www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 140 | బుధవారం 10, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00






## కాళేశ్వరం అవినీతిపై కదలిక

మేడిగడ్డ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణ

ఇంజనీర్ కార్యాలయంలో సోదాలు


2 లో..

# విడతల వారీగా రైతుబంధు...

పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఏమీ చేయలేదు

తాము సంపదని సృష్టిస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డపై సంబంధిత మంత్రి స్పందిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజా భవన్‌లో ఎవరైనా రోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు కలవొచ్చని అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టు ఇస్తామని అన్నారు ఇచ్చారా? అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు హామీ గత ప్రభుత్వం ఏమి చేసిందని నిలదీశారు. తాము సంపదని సృష్టిస్తామన్నారు. రైతుబంధుకి రోజు వారీగా నిధులు విడుదల చేస్తామన్నారు. ఒక ఎకరం వరకు రైతు బంధు అకౌంట్స్‌లో జమ అయ్యిందని.. 2 ఎకరాల వారికి రైతు బంధు పడుతోందని తెలిపారు. విడుతల వారీగా నిధులు విడుదల చేసి రైతు బంధు ఇస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు చేయకపోతే బాగుండు అని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు.



2 లో..

## కేసీఆర్‌కు పనితనం తప్ప.. పగతనం తెలియదు

# కేసీఆర్ ప్రతిపక్షంలో ఉండటమే డేంజరస్..



- ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే
- ఖమ్మం లాంటి జిల్లాల్లోనే సమస్య
- 11 స్థానాల్లో తక్కువ మెజార్టీతో ఓడాం
- ఖమ్మం నియోజకవర్గ సమీక్షలో కెటిఆర్

2లో

## ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు వెంటనే ఆమోదించాలని గవర్నర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. ఈ మేరకు లేఖ కూడా రాయనున్నారు. నేడు గాంధీభవన్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నెల రోజులు గడుస్తున్నా టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు గవర్నర్ ఆమోదించలేదని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందన్నారు. ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డు అనేక అవకతవకలకు పాల్పడిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. బోర్డు తప్పిదాలను గత ప్రభుత్వం కప్పిపుచ్చిందన్నారు.



# దరఖాస్తుల కంప్యూటీకరణతో జాప్యం: బండి

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో కాలయాపన చేస్తోందని ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. షెడ్యూల్ ప్రకారం చూస్తే వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది. ఈ విషయం తెలిసి కూడా దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాల యాపన చేయడమంటే డ్రామాలాడటమేనని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామానికి వచ్చిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తూ డ్రామాలు చేస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) కలిశారు. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిశారు. ఇరువురు దాదాపు ఇరవై నిమిషాల పాటు మాట్లాడుకున్నారు. రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిస్థితులపై వారు చర్చించినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సి ఉందని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అదే సమయంలో త్వరలో లోక్ సభ ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ, లోక్ సభ స్థానాలకు సంబంధించిన అంశాలపై మాట్లాడి ఉంటారనే చర్చ సాగుతోంది.



## ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

2లో

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి సస్పెన్షన్

ఘటనపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలానగర్ ఫ్లై ఓవర్‌పై పడిపోయిన అభయ హస్తం దరఖాస్తుల ట్రాన్స్‌పోర్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై బల్దియా చర్యలకు దిగింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందించాలని డిప్యూటీ జోనల్ కమిషనర్‌ను కమిషనర్ రొనాల్డ్ రోస్ ఆదేశించారు.

## పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు



వార్త 2లో

## మేడిగడ్డపై జ్యూడిషియల్ విచారణ జరుపుతాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మేడిగడ్డ నుంచి హైదరాబాద్ వరకు ఉన్న పది నీటి పారుదల కార్యాలయాలల్లో విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం మేడిగడ్డ విషయంలో సీరియస్‌గా స్పందించిందన్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చామన్నారు. మేడిగడ్డలో జరిగిన పిల్లర్ల కుంగుబాటుపై సిట్టింగ్ న్యాయమూర్తితో జ్యూడిషియల్ విచారణ జరుపుతామన్నారు. మేడిగడ్డపై క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. సిట్టింగ్ జడ్జి విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై కదలిక

## మేడిగడ్డ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణ

## ఇంజనీర్ కార్యాలయంలో సోదాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మేడిగడ్డ ఘటనపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయిస్తామని ప్రకటించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. దీంతో మంగళవారం విజిలెన్స్ అధికారులు ఈఎన్సీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఈఎన్సీ మురళీధర్ రావు కార్యాలయంలో కీలక పత్రాలను విజిలెన్స్ అధికారులు పరిశీలిస్తున్నారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేసేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో ఆలోపు బ్యారేజీ కుంగుబాటుకు కారణాలు, బాధ్యులైన అధికారులను విజిలెన్స్ విచారణలో గుర్తించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనను రేవంత్ రెడ్డి సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ వైఫల్యం వెనుక కేసీఆర్ సర్కార్‌లో బాధ్యత ఎవరు అనేదానిపై ఫోకస్ పెట్టింది. ఇటీవలే మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చింది. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది.

# ప్రజాపాలన దరఖాస్తుల రోడ్డుపాలు

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరి సస్పెన్షన్

## ఘటనపై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలానగర్ ఫ్లై ఓవర్‌పై పడిపోయిన అభయ హస్తం దరఖాస్తుల ట్రాన్స్‌పోర్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై బల్దియా చర్యలకు దిగింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందించాలని డిప్యూటీ జోనల్ కమిషనర్‌ను కమిషనర్ రొనాల్డ్ రోస్ ఆదేశించారు. అనంతరం దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరిపై జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ వేటు వేశారు. ఆన్‌లైన్ ఎంట్రీ చేసే క్రమంలో అనవసరంగా బయటివారికి అప్లికేషన్లు ఇచ్చి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు టీమ్ లీడర్స్‌పై వేటు పడింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ టీమ్ లీడర్, హయత్‌నగర్ టీమ్ లీడర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే, వాటిని జాగ్రతగా అప÷-లోడ్ చేయాలన్నారు. ప్రజలకు సంబంధించిన అప్లికేషన్స్ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని రొనాల్డ్ హెచ్చరిచారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప÷-లోడ్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. అరుహులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ఎవరు సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మవద్దని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వినతి చేశారు. కాగా... బాలానగర్ ఫ్లైఓవర్‌పై ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు దర్శనమిచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. ర్యాపిడో వెహికిల్‌పై దరఖాస్తులను తరలిస్తుండగా అవి రోడ్డుపై పడిపోయాయి. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలానికి చెందిన దరఖాస్తులుగా గుర్తించడం జరిగింది. ప్రజాపాలన దరఖాస్తులు రోడ్డు పాలయ్యాయని వస్తున్న విమర్శల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దరఖాస్తులు రోడ్డుపాలైన విషయంపై జీహెచ్ఎంసీ కమిషనర్‌ను మంత్రి వివరణ కోరారు. దీనిపై మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగం పొందిన వారంతా వెంటనే రాజీనామా చేయాలన్నారు. బీఆర్ఎస్ అండతో ప్రభుత్వ శాఖలలో దొడ్డి దారిన ఉద్యోగులంతా వెళ్లిపోవాలన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్ళి విచారణ చేయాలని కోరనున్నట్లు తెలిపారు. తెలంగాణలో నిజమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కాలన్నారు. అన్ని శాఖల్లో విచారణ జరగాలని తెలిపారు. ఎంపీ సంతోష్ చెల్లి కూడా భూనిర్వాసితుల కోటాలో ప్రభుత్వ భూమి తీసుకున్నారని.. అలాంటి వారు కూడా భూమి ఇచ్చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన హయత్ నగర్ సూపరింటెండెంట్ మహేందర్ ను సస్పెండ్ చేశారు. మరో చోట కుత్బుల్లాపూర్ లోనూ అభయహస్తం దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో సంబంధిత అధికారిపై వేటు వేశారు. ప్రజలు..ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకుంటే.. వాటిని జాగ్రత్తగా అప÷-లోడ్ చేయాలని కమిషనర్ హెచ్చరించారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అర్హులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతా యన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తులన ఆన్ లైన్ లో అప÷-లోడ్ చేస్తున్నారు.కోటి 25లక్షల అప్లికేషన్లను 30 వేల మంది జనవరి 30 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనున్నారు.

# కేసీఆర్‌కు పని తనం తప్ప.. పగతనం తెలియదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ సీఎం కేసీఆర్‌కు పని తనం తప్ప పగతనం తెలియదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ స్థానంపై చర్చించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగాయని మండిపడ్డారు. కేసీఆర్ కక్ష సాధింపు చర్యలకు పూనుకుని ఉంటే కాంగ్రెస్ నేతలు జైళ్లలో ఉండే వారని చెప్పారు. కాంగ్రెస్ అన్నిటికీ వంద రోజుల డెడ్ లైన్ పెడుతోందని ఎద్దేవా చేశారు. వంద రోజుల తర్వాత ప్రజలే కాంగ్రెస్‌పై చీటింగ్ కేసులు పెడతారన్నారు. ఖమ్మం కాంగ్రెస్‌లో మూడు గ్రూపులు ఉన్నాయని చెప్పారు. ఒకటి వైఎస్సార్ కాంగ్రెస్, ఒకటీ టీడీపీ కాంగ్రెస్, ఇంకోటి ఒరిజినల్ కాంగ్రెస్ అని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.

# నెలాఖరులోగా మేడారం పనులు పూర్తి

## అధికారులకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్, మేడారం జాతరపనులన్నీ జనవరి 31 లోగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులు ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ సీఎస్ శాంతికుమారి, అధికారులు పాల్గొన్నారు. ఈసారి జాతర ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంజూరు చేసిందని తెలిపారు. అన్ని అభివృద్ధి పనులు జనవరి 31లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్ల దర్శనం చేసుకొని వెళ్లేలా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ సౌకర్యంతో బస్ ప్రయాణంలో జాతరకు వచ్చే మహిళా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# కేసీఆర్ ప్రతిపక్షంలో ఉండటమే డేంజరస్..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. నేడు ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయామన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని.. సమీక్షించుకుని ముందుకు సాగుతామని తెలిపారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీపిని తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపించారు. కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద జనం విశ్వాసాన్ని కోల్పోయారు. నాటి లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉండదు. గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి ఇది రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద బీఆర్ఎస్ వత్తిడి తెస్తోంది' అని కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో నేతల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఓడి పోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి నేతల మధ్య వర్గ విభేదాలు పక్కన పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిని ఆపొద్దు

## ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేశాం

## ముందుగా రాయలసీమ సంగమేశ్వరను ఆపాలి

## ప్రధానితో మాట్లాడి జాతీయహోదా తేవాలి

## మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

మహబూబ్‌నగర్,



:పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం టెండర్లను రద్దు చేయాలనే ఆలోచనను పక్కనపెట్టి ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, టెండర్లను రద్దుచేసి మళ్లీ పిలువడం ఎందుకో ప్రజలకు చెప్పాలన్నారు. దీనిపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. డిజైన్ మార్చకపోయినా, ఆయకట్టు పెంచకపోయినా టెండర్లను ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై సీఎం ఒత్తిడి చేయాలని సూచించారు. ప్రధాని మోదీతో కేసీఆర్‌కు సత్సంబంధాలు లేకనే ప్రాజెక్టుకు జాతీయ హోదా రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, ఇప్పుడు ఆయన ప్రధానితో సత్సంబంధాలు పెట్టుకొని జాతీయ హోదా సాధించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో అన్నసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో రేవంత్ రెడ్డి కోర్టు కేసులతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసినా.. తాగునీటి ప్రాజెక్టు కాబట్టి ఆపకుండా రిజర్వాయర్లను పూర్తిచేశామని అన్నారు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు పొందడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, తద్వారా జాతీయ హోదా వచ్చే అవకాశం ఉంటుందని కవిత సూచించారు. రీటెండర్లంటూ కాలయాపన చేస్తే మరో రెండు పంటలకు నీళ్లు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. త్వరగా పనులు పూర్తిచేస్తే వచ్చే వర్షకాలంలో నీళు ఇచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలో ఏపీ సర్కారు సంగమేశ్వరం వద్ద రాయలసీమ ప్రాజెక్టును నిర్మించే ధైర్యం చేయలేదని, అనుమతిలేని రాయలసీమ ప్రాజెక్టును కేసీఆర్ ఆపారని, రేవంత్ రెడ్డి కూడా ఆ ప్రాజెక్టును కొనసాగించకుండా చూడాలని కోరారు. పక్కనే కృష్ణా నది ఉన్నా కూడా పంటలు పండక ఇక్కడి ప్రజలు వలస వెళ్లే పరిస్థితి ఉండేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలమూరు పచ్చబడాల్సిందేనన్న సంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పనిచేశారని కవిత చెప్పారు. కృష్ణా జలాలను శాశ్వతంగా పాలమూరుకు మళ్లించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పరిస్థితి 'ఏనుగు ఎల్లింది.. తోక చిక్కింది' అన్నట్లుగా ఉందని చెప్పారు. 69 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులో ఐదు రిజర్వాయర్లు ఉన్నాయని, కాలువల పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని, నార్లాపూర్లో కేసీఆర్ ట్రయల్ రన్‌ను కూడా ప్రారంభించారని తెలిపారు. మొత్తం ప్రాజెక్టులో కేవలం 10 శాతం పనులే మిగిలి ఉన్నాయని, అవి పూర్తి చేసుకుంటే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందే ఆస్కారం ఉందని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న కల్వకుర్తి, నె÷-టటెంపాడు, కోయిల్ సాగర్, బీమా వంటి ప్రాజెక్టులను పూర్తిచేసి మంచి నీటి కొరత లేకుండా చేశామని, 11 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించామని తెలిపారు. వివిధ కారణాల రీత్యా ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఒక అడుగు వెనుకకుపడితే పది అడుగులు ముందుకు లంకించేంత శక్తి ఉంటుందని, గుండె ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇకపోతే మహబూబ్ నగర్ జిల్లాకు తనకు ఓ ప్రత్యేక అనుబంధం ఉందని.. కేసీఆర్, ఇక్కడి నుంచి పోటీ చేసిన నాటినుంచి తనకు అనుబంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనకుకు నిజామాబాద్ ఎట్లనో.. మహబూబ్ నగర్ అట్లేనని చెప్పారు. ఇక్కడి ఎంపీగా ఉండే.. కేసీఆర్ తెలంగాణ సాదించాడని... అది చాలా గర్వ కారణమన్నారు. ఈ జిల్లా నుంచి వలసలు ఎట్లా ఆపాలో.. చాలా స్టడీ చేసినమని తెలిపారు. ఇక్కడ సాగు యోగ్య భూమి 35 లక్షల ఎకరాలు ఉండి.. నీరు లేకనే ప్రజలు వలస పోతున్నరని.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ వెంటనే 11 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చారని చెప్పారు. ఎన్నికలలో మనం ఆశించిన స్థాయిలో ఫలితం రాలేదు.. కానీ మనం ఉద్యమ కారులం.. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలి.. పోరాడాలి.. అదైర్య పడాల్సిన పనిలేకుండా ముందుకు సాగాలని కార్యకర్తులకు పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి.. మిగతా 10 శాతం పనులు మాత్రమే పూర్తి కావాలని అన్నారు. ఇదే పాలమూరు నుంచి సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారని.. కానీ, ఈ ప్రాజెక్టు టెండర్లు కాన్సల్ చేస్తామంటున్నారని.. ఎందుకు చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు కొత్త పెన్షన్స్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉసే లేదని... ప్రభుత్వానికి వంద రోజులు టైమ్ ఇస్తామని.. హామీలు నెరవేర్చకపోతే ప్రజల తరుపున కొట్లాడుతామని హచ్చరించారు. పార్లమెంట్ లో తెలంగాణ కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని.. కాబట్టి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్తులను గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేటకు రాక..!

## బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి...!!

జనగామ ,అక్షిత ప్రతినిధి:

బుధవారం రోజున (నేడు) ఉదయం 10:00 గంటలకు బచ్చన్నపేట మండలం శ్రీనిధి గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే , గెలుపు కోసం కృషి చేసిన వారందరి కోసం కృతజ్ఞత సభ ఎర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి మన జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి , మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , మండల ఎంపీపీ , పిఎసిఎస్ చైర్మన్ , సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ అన్నీ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు , గ్రామ శాఖ అధ్యక్షులు , మండల , గ్రామ యూత్ అధ్యక్షులు , అన్ని గ్రామాల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , కార్యదర్శులు , మాజీ మండల , గ్రామ రైతు కోఆర్డినేటర్లు , సోషల్ మీడియా వారియర్స్, బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయగలరు...



# నేను రాముడు, హనుమంతుడి భక్తుడిని

## దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్

దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ హోమ్ గ్రౌండ్‌లో బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడల్లా లేదా బౌలింగ్ చేస్తున్నప్పుడు వికెట్ తీసుకున్నప్పుడల్లా, స్టేడియంలో 'రామ్ సియా రామ్' పాట ప్లే అవుతుంది. ముఖ్యంగా భారత్, దక్షిణాఫ్రికా పర్యటనలో ఇది చాలా సందర్భాలలో కనిపించింది. వన్డే సిరీస్ సమయంలోనూ ఒకసారి కేఎల్ రాహుల్ కూడా దీనికి సంబంధించి కేశవ్ మహారాజ్‌ని ఒక ప్రశ్న అడిగాడు. కేశవ్ భాయ్, మీరు వచ్చినప్పుడల్లా రామ్ సియా రామ్ పాటను ప్లే చేస్తారా? అని అడిగాడు. దీనికి వెటరన్ స్పిన్నర్ 'అవును' అంటూ సమాధానమిచ్చాడు. టెస్టు సిరీస్ సందర్భంగా ఓ ఆసక్తికర ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. కేప్ టౌన్ టెస్ట్‌లో, కేశవ్ మహారాజ్ బ్యాటింగ్‌కి వచ్చినప్పుడు, స్టేడియంలో రామ్ సియా రామ్ పాట ప్రతిధ్వనించడం ప్రారంభించింది. ఈ సమయంలో విరాట్ కోహ్లీ కేశవ్ మహారాజ్ వైపు చేతులు చూపిస్తూ.. ఆపై విల్లు నుంచి బాణం సంధించేలా భంగిమతో ఆకట్టుకున్నాడు. విరాట్‌కి సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలో 'రామ్ సియా రామ్' పాటతో కేశవ్ మహారాజ్‌కి గల సంబంధం గురించి ఎట్టకేలకు సమాధానం వచ్చింది. కేశవ్ మహరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'ఇది నా ప్రవేశ గీతం. నేను రాముడు, హనుమంతుని భక్తుడిని. కాబట్టి, ఇది నాకు సరిగ్గా సరిపోతుందని నేను భావిస్తున్నాను' అంటూ వివరించాడు. కేశవ్ మాట్లాడుతూ, 'నేను చాలాసార్లు ఎదురుగా నిలబడి ఈ పాటను ప్లే చేయమని అడిగాను. నాకు, నా దేవుడే అతిపెద్ద ఆశీర్వాదం. అతను నాకు దారి చూపిస్తాడు. నాకు అవకాశాలు ఇస్తాడు. కాబట్టి నేను చేయగలిగినది ఇదే. మతాన్ని, సంస్కృతిని గౌరవించడం ముఖ్యం. బ్యాక్‌గ్రౌండ్‌లో 'రామ్ సియారామ్' ప్లే చేయడం నాకు చాలా ఇష్టం' అంటూ చెప్పుకొచ్చాడు. కేశవ్ మహరాజ్ దక్షిణాఫ్రికా గొప్ప స్పిన్నర్లలో ఒకడిగా పేరుగాంచాడు. కేశవ్ మహరాజ్ టెస్టుతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2016లో ఆస్ట్రేలియాతో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఇప్పటి వరకు 50 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇక్కడ అతను 32 బౌలింగ్ సగటుతో 158 వికెట్లు తీశాడు. దక్షిణాఫ్రికాలో ఒక స్పిన్నర్‌కి ఇది చాలా పెద్ద ఫిగర్. ఎందుకంటే, దక్షిణాఫ్రికాలోని పిచ్‌లు ఎప్పుడూ స్పిన్నర్లకు పెద్దగా సహకరించలేదు. మహరాజ్ వన్డే క్రికెట్‌లో 55 వికెట్లు కూడా తీశాడు. అతను టీ20ల్లో చాలా అరుదుగా కనిపించాడు. అంతర్జాతీయ టీ20లో 27 మ్యాచుల్లో 24 వికెట్లు పడగొట్టాడు.

# లారా 400 పరుగుల ప్రపంచ రికార్డ్ ను స్టీవ్ స్మిత్ బద్దలు కొడతాడు

## ఆస్ట్రేలియా జట్టు మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్

ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టు, వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఓపెనర్‌గా ఎవరు వస్తారనే ప్రశ్న తలెత్తింది. ఈ ప్రశ్నకు స్టీవ్ స్మిత్ ఇప్పటికే సమాధానం ఇచ్చాడు. కొత్త బాధ్యతతో ఆస్ట్రేలియాకు ఇన్నింగ్స్‌ను ఓపెనింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్టీవ్ స్మిత్ తెలిపాడు. అందువల్ల స్మిత్ ఆస్ట్రేలియా తరుపున టెస్ట్ క్రికెట్‌ను ప్రారంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాత స్టీవ్ స్మిత్ ను ఓపెనర్ గా ఆడించడం మంచిదని ఆస్ట్రేలియా జట్టు మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ అన్నాడు. స్మిత్ అత్యుత్తమ బ్యాట్స్‌మెన్. అందువల్ల అతడు ఇన్నింగ్స్ ప్రారంభిస్తే జట్టుకు మరింత మేలు జరుగుతుందని క్లార్క్ అభిప్రాయపడ్డాడు. 'స్టీవ్ స్మిత్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే, కేవలం 12 నెలల్లోనే నెం.1 ఓపెనర్ అవుతాడని భావిస్తున్నాను. దాని గురించి సందేహం లేదు. ఎందుకంటే, స్మిత్ 3వ స్థానంలో ఆడిన ఆటగాడు. ఈ క్రమంలో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లు ఏ క్రమంలోనైనా ఆడవచ్చు. స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేస్తే ఒక్క ఏడాదిలోనే నంబర్ 1 ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ అవుతాడు' అంటూ మైకేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు.

# ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తా...జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలి పురం,అక్షిత ప్రతినిధి**

మంగళవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ ఫేస్ 2 కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. కాలనీలోని ప్రధాన సమస్యలైనా డ్రైనేజ్, రోడ్లు, త్రీఫేస్ కరెంట్, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు, రోడ్డుకు ఇబ్బందికరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విడతల వారిగా ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని మరియు ఎప్పటికప్పుడు కాలనీ శుభ్రపరచుకునే విధంగా చూసుకునే బాధ్యత శానిటేషన్ డిపార్ట్మెంట్ చూసుకోవాలని, డ్రైనేజ్ సంబంధిత సమస్య , త్రీఫేస్ కరెంటుకు సంబంధిత చర్యలు, మరియు వెంటనే చెట్ల కొమ్మలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని





సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎంసి ఏఈ రాకేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రణధీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ రెడ్డి, జి హెచ్ ఎంసి ఎస్ ఎస్ అజిముద్దీన్, జవాన్ రామచందర్, హార్టికల్చర్ సూపర్వైజర్ రాజేష్, చైతన్య నగర్ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురామ్ నేత, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, నాయకులు శ్రావణ్ రెడ్డి మరియు కాలనీ గౌరవాధ్యక్షులు జ్ఞానేశ్వర్ గౌడ్, అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సికిందర్ రెడ్డి, కోశాకాధికారి జంగయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, సలహాదారులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు సుహాసిని, దీప, రాజేందర్, లక్ష్మీనారాయణ, చలపతి రెడ్డి, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ.



**కొండపాక అక్షిత ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) సిద్దిపేట జిల్లా క్యాలెండర్ దుద్దెడ పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు (స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్) ఎం. లక్ష్మి టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి తో కలిసి ఈరోజు మధ్యాహ్నం దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి మరియు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా సంఘం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జానయ్యకు నివాళి



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో వేములపల్లి మండలంలో బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన పుట్ట జానయ్య (45) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు.. బుగ్గబావిగూడెం గ్రామానికి చేరుకొని జానయ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భాస్కర్ రావు వెంట గ్రామ సర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియదర్శిని మేడి పుట్టినరోజు వేడుకలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఘనంగా ప్రియదర్శిని మేడి పుట్టినరోజు వేడుకలు బి ఎస్ పి నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల మండలం వట్టిమార్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి వట్టిమార్తి గ్రామంలో వున్నా నిరుపేదలకు దుప్పట్లు 5000 రూపాయలు పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ ను కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య,మండల అధ్యక్షులు జోగు శేఖర్, జోగు యోగి, మహేష్, బి ఎస్ పి నాయకులు





కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే,కటాస్ లో నిక్కత కు తృతీయ స్థానం




**వరంగల్, అక్షిత బ్యూరో**

దేశాయిపెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నిక్కత కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కటాస్ లో తృతీయ స్థానం సాధించింది నిక్కతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి కరాటే ఇన్స్ట్రక్టర్ ఎస్.కె యాసిన్ వ్యాయామ ఉపధ్యాయుడు నిషాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బిచ్చనాయక్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన లావూరి బిచ్చ నాయక్ (70) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హౌసింగ్ బోర్డు కాలనీలోని బిచ్చ నాయక్ నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటీ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లావురి మేఘ్యా నాయక్, సీనియర్ నాయకులు పడిగపాటి పెద కోటిరెడ్డి, సర్పంచ్ లావూరి శ్రీను నాయక్, ఎంపీటీసీ లక్కీ సింగ్, కందుల నాగిరెడ్డి, పడిగపాటి శ్రీనివాస్ రెడ్డి, లావురీ కీర్య నాయక్, దస్రు నాయక్ పాల్గొన్నారు.

## రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేడి ప్రియదర్శిని జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ విపరీత వాతావరణానికి హైదరాబాద్ మహా నగరంలో నిరాశ్రయులు చాలా ఇబ్బందిపడుతున్నారు. రహదారులపై రాత్రి పూట నిద్రించే ఈ అభాగ్యులను చలి తీవ్రత వేధిస్తోంది. ఇలాంటి పేదలను ఆదుకునేందుకు రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాల్లో తిరుగుతూ దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ విపరీత వాతావరణానికి నియోజకవర్గ పరిధిలో వున్నా నిరాశ్రయులు చాలా ఇబ్బందిపడుతున్నారు. రాత్రి పూట నగరమంతా తిరిగి రోడ్ల మీద, బస్సు స్టాండ్ లో లపై పడుకున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంచింది. వివిధ ఆస్పత్రుల వద్ద, దేవాలయాల దగ్గర రాత్రి పూట నిద్రిస్తున్న పేదలకు






దుప్పట్లు కప్పి వెచ్చదనం కలిగించిందిమా సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నాం. గతేడాది ఇలాగే అందించాం. ప్రస్తుతం నగరంలో చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ సందర్భంగా రాత్రి పూట నగరం నలుమూలలా తిరుగుతూ పేదలకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నాం. వాళ్ల ముఖాల్లోని ఆనందం వెలలేనిదిగా మనం సైతం భావిస్తోంది అన్నారు.

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. మంగళవారం నవ జీవన ప్రియ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవ జీవన ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత అభ్యుదయ భావాలు ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత డాక్టర్ ఉదయ్ డాక్టర్ కల్పన ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలు

**అడవిదేవులపల్లి అక్షిత ప్రతినిధి:**

అడవిదేవులపల్లి మండలంలోగల కస్తూరిభా పాఠశాల యందు ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగమణి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలోని బాలికలకు చదువుపై శ్రద్ధ వహిస్తూ ఉన్నత విద్యను కొనసాగించాలని ఒంటరిగా వెళ్లకూడదు ఒకవెల్ల వెళ్లవల్సివస్తే ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ చైల్డ్ మ్యారేజ్ లింగ విచక్షణ చైల్డ్ అబ్యూస్ మరియు వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పిస్తూ టోల్ ఫ్రీ నెంబర్ 1098 100 181 కు కాల్ చేసి తెలియచేయాలని వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ఎస్ నాగలక్ష్మి టీచర్స్ గీతా స్వప్న టీనా మరియు అంగన్వాడీ టీచర్స్ శోభ రమాదేవి మణెమ్మ నారాయణమ్మ కిశోర బాలికలు పాల్గొన్నారు.



## ఎంపీఎల్ కంపెనీ విస్తరణ చేపట్టొద్దు

### - చిట్యాల తహశీల్దార్ కి వినతి పత్రం

### - అందజేసిన సామాజిక కార్యకర్తలు మరియు యువకులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జిల్లాలోని చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలో ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు నోటిఫికేషన్ విడుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణ ఈ నెల 19న చేయనున్నారు. ఆ కంపెనీ వల్ల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకి ఇబ్బందులు కలుగుతున్నాయి కావున ఆ ప్రజాభిప్రాయ సేకరణ ఆపేసి విస్తరణ చేయకుండా ఆపివేయాలని సామాజిక కార్యకర్తలు మరియు వెలిమినేడు గ్రామానికి చెందిన యువకులు చిట్యాల మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. పోలగోని విజయ్ ప్రసాద్, దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అంతటి సురేష్, సురుగూరు శివకుమార్ రెడ్డి కోరారు. కంపెనీ విస్తరణను ఆపాలని కోరుతూ



మంగళవారం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి, చిట్యాల ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. కంపెనీల వల్ల వెలిమినేడు ఊరు ఆగమైతుందని, వెంటనే కాలుష్య కంపెనీలను తరిమికొట్టాలన్నారు. దీని పై స్పందించిన అధికారులు త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణ పై నిర్ణయం తీసుకుంటామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బు శంకర్, కొంపల్లి అభిలాష్ పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల్ హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకాలు ఇచ్చిన మరి ఏ ఇతర పథకాలు ప్రవేశపెట్టిన అవి అందరికీ అందితే సంతోషపడతామని అక్కడక్కడ ఏమైనా ఇబ్బందులు జరిగినప్పుడు అవి మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 పథకాలను ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క వార్డుకు ఆరు రోజుల్లో జరిగిన ప్రజా పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో రేపు 6 పథకాలలో మరో రెండు పథకాలను రిలీజ్ చేయబోతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 కు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాలను అతి త్వరలో రిలీజ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, వైస్ ఎంపీపీ, కొలన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ గ్రామాల సర్పంచులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# స్టాక్ మార్కెట్ వీరంగం దేనికి సంకేతం ?




దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతలు ఈ మార్కెట్ వీరంగానికి ప్రధాన కారణం. దేశంలో ఒక శాతం ధనికులు లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్నారు. ప్రతీ ఏటా ధనికుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. దేశంలోని ధనిక కుటుంబాలు 2022-23లో 20 లక్షల కోట్ల రూపాయల వ్యక్తిగత సంపద పెంచుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీనిలో కొంతభాగం దేశీయ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. అందుకే గత ఏడాది దేశీయ ఫండ్స్ నుంచి 20 బిలియన్ డాలర్లు, 15 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు మన దేశీయ స్టాక్ మార్కెట్ లోకి వచ్చాయి. మన దేశీయ సెన్సెక్స్‌లో ఇండెక్స్ 72,000 దాటిందని, ఇది ప్రభుత్వ ఘనతగా కొన్ని పత్రికలు, ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు హంగామా చేస్తున్నారు. ఇదే ఊపులో ఇండెక్స్ ఒక లక్ష దాటినా ఆశ్చర్యం లేదని ఊదరకొడుతున్నారు!! లోతుగా పరిశీలిస్తే సెన్సెక్స్‌లో ఉండే 30 కంపెనీల వెయిటేజీలో ఆరు కంపెనీలకు దాదాపు 48 శాతం వెయిటేజీ ఉంది. అవి ఆర్ఐ ఎల్, ఐటిసి, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి ఈ షేర్ల ధరలను బట్టి సెన్సెక్స్ పెరగడం, తగ్గడం జరుగుతోంది. సెన్సెక్స్ పెరుగుదల, తగ్గుదల ఆరు కంపెనీలపై ఆధారపడి ఉంటే, అది ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను ఎలా ప్రతిబింబిస్తుంది? దేశ ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా ఉంటే అభివృద్ధి సూచికలు అన్నింటిలో మన దేశం ఎందుకు తీసికట్టుగా ఉంటోంది? 80 కోట్ల మంది ప్రభుత్వం నెలకు ఇచ్చే ఐదు కేజీల తిండిగింజలపై ఎందుకు ఆధారపడి ఉన్నారు? ప్రజల ఆదాయాలు, జీవన ప్రమాణాలు దిగజారి, కుటుంబ అప్పు ఎందుకు పెరుగుతోంది? కనీవినీ ఎరుగని నిరుద్యోగం దేశంలో ఎందుకు తాండవ మాడుతోంది? కాబట్టి ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులకు, సెన్సెక్స్ పరుగులకు ఎలాంటి సంబంధం లేదని మనకు తెలుస్తుంది. దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతలు ఈ మార్కెట్ వీరంగానికి ప్రధాన కారణం. దేశంలో ఒకశాతం ధనికులు లక్షల కోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్నారు. ప్రతీ ఏటా ధనికుల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోంది. దేశంలోని ధనిక కుటుంబాలు 2022-23లో 20 లక్షల కోట్ల రూపాయల వ్యక్తిగత సంపద పెంచుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీనిలో కొంతభాగం దేశీయ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. అందుకే గత ఏడాది దేశీయ ఫండ్స్ నుంచి 20 బిలియన్ డాలర్లు, 15 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు మన దేశీయ స్టాక్ మార్కెట్ లోకి వచ్చాయి.

గతేడాది సెన్సెక్స్‌లో ధనికుల పెట్టుబడులపై వారికి 20 శాతం దిగుబడి రావడం విశేషం!! 2024లో సైతం ధనిక మదుపుదారులకు లాభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించే సూచనలు కనిపిస్తు న్నాయి. దీని ప్రభావం మన దేశంపై కూడా పడుతుంది. అమెరికాలోని మదుపుదారులు అక్కడ చౌకగా రుణాలు పొంది, వాటిని అమెరికన్, ఇండియా స్టాక్ మార్కెట్‌లలో సైతం పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కూడా వడ్డీరేట్లు తగ్గిస్తే, ఇక్కడ దేశీయ మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లలో పెట్టే మొత్తాలు ఇంకా పెరుగుతాయి. స్టాక్ మార్కెట్ల పూనకం కొనసాగుతుంది. అయితే, రిటైల్ మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లలో స్పెక్యులేటివ్ పెట్టుబడులు పెద్దఎత్తున పెడుతుండడం ఆందోళనకరం. ఫ్యూచర్ మార్కెట్‌లో లాభాలు రావాలంటే, ఎక్కువ సంఖ్యలో షేర్లు కొనాలి. ఉదాహర ణకు క్యాష్ మార్కెట్‌లో 100 ముఖవిలువతో 20 వేల షేర్లు కొనాలంటే, 20 లక్షల రూపాయలు ఖర్చు చేయాలి. అదే డెరివేటివ్ మార్కెట్‌లో పది శాతం మార్జిన్ అమౌంట్ చెల్లిస్తే సరిపోతుంది. అయితే, షేర్ ధరలు పడిపోతే, భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇతర దేశాల్లో క్యాష్ మార్కెట్‌లో డెరివేటివ్ మార్కెట్ వాటా ఐదు నుంచి పది శాతం ఉంటుంది. మన దేశంలో ఇది 400 రెట్లు ఉంది. ఒకవేళ, మార్కె ట్లు ఉన్నపళంగా కుప్పకూలితే దీని ప్రభావం అప్పుల మీద, చెల్లింపుల మీద పడుతుంది. అప్పుడు పారు బకాయిల భారం పెరుగుతుంది. దీనర్థం ఏమిటంటే ప్రజల సొమ్ముతో కార్పొరేట్లు, బడా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లో పెద్దఎత్తున లాభాలు ఆర్జిస్తున్నారు. నష్టం వస్తే బ్యాంకులకు, ఎన్‌బిఎఫ్‌సి లకు పంగనామాలు పెడుతున్నారు. ఒక రైతు ట్రాక్టర్ కొనుక్కోవ డానికి ఆయనకు 14 శాతం నుండి 16 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. కానీ కాల్ మనీ, షార్ట్ టర్మ్ లోన్ పేర్లతో స్టాక్ బ్రోకర్లకు, మదుపుదారులకు కారుచౌకగా అప్పులు దొరుకుతున్నాయి. నిజ ఆర్థిక వ్యవస్థ కన్నా, స్టాక్ మార్కెట్ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయడం వల్ల ఇదంతా జరుగుతోంది1996లో ఎన్రాన్ కంపెనీ విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ఇలాగే ప్రభుత్వ బ్యాంకుల నుండి అప్పు తీసుకుని, ఆనాటి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుని చివరికి ఉత్పత్తి చేయకుండానే మన దేశం నుంచి ఉడాయించింది. దానికి అప్పు ఇచ్చిన బ్యాంకులు మునిగాయి. ఆ కంపెనీలో షేర్లు కొన్న సామాన్య మదుపుదారులు మునిగారు. చివరికి ఆ కంపెనీ ఉద్యోగులు కూడా మునిగిపోయారు. స్టాక్ అప్షన్లు పేరుతో ఎన్రాన్ ఉద్యోగులకు ఇచ్చిన షేర్లు చిత్తు కాగితాలుగా మిగిలాయి. కింగ్ ఫిషర్, నీరవ్ మోడీల కథలు ఇవే కదా!! 2021-22లో ఎఫ్‌డిఐ రూపేణా రూ.4.37 లక్షల కోట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే, 2022-23 సంవత్సరంలో మన దేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి రూ.3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మన దేశంలోకి వచ్చిన ఎఫ్‌డిఐ కూడా సేవా రంగంలోకి, సాఫ్ట్‌వేర్ రంగంలోకి కీలకంగా వచ్చింది. తయారీ రంగం, నిర్మాణ రంగంలో, నైపుణ్య మెరుగుదల రంగంలోకి ఎఫ్‌డిఐ నామమాత్రంగా వచ్చింది. ఇది దేశ అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది? అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థలను ఎలా దెబ్బ తీస్తాయో, 80, 90 దశకంలో ఆగ్నేయాసియా దేశాల ఆర్థిక వ్యవస్థల పతనం చూస్తే తెలిసి పోతుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్నా, ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులు కోసం ఎగబడుతూ, చేయని పని లేదు.దేశంలో నియంత్రణా వ్యవస్థల నిర్వహణ సామర్థ్యం వల్లే 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని మన దేశం సమర్థవంతంగా ఎదుర్కొనగలిగింది.

# వాహన అమ్మకాల్లో వృద్ధి



**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా వాహన టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. రిటైల్ విక్రయాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో 2023లో 11 శాతం అధికమయ్యాయని డీలర్ల సంఘం ఫాడా తెలిపింది. గతేడాది దేశవ్యాప్తంగా 2,38,67,990 యూనిట్లు అమ్ముడుకాగా, అంతక్రితం ఏడాది 2,14,92,324 యూనిట్లుగా ఉన్నాయి. వీటిలో ప్యాసింజర్ వాహనాలు 38,60,268 యూనిట్లు. 2022లో అమ్ముడైన 34,89,953 యూనిట్ల ప్యాసింజర్ వాహనాల కంటే ఇది 11 శాతం అధికమని పేర్కొంది. ద్విచక్ర వాహన విక్రయాలు 1,55,88,352 యూనిట్ల నుంచి 1,70,61,112 యూనిట్లకు చేరాయి. అలాగే త్రి చక్ర వాహన రిటైల్ సేల్స్ 58 శాతం అధికమై 6,81,812 యూనిట్ల నుంచి 10,80,653 యూనిట్లకు చేరగా..కమర్షియల్ వాహన సేల్స్ 8 శాతం పెరిగి 9,94,330 యూనిట్లకు చేరుకున్నాయి.

## వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు రెట్టింపు

### 2030నాటికి 100 బిలియన్ డాలర్లకు

**గ్రేటర్ నోయిడా,**

దేశం వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు రెట్టింపు అవుతాయని అంచనా వేస్తున్నట్టు కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్తావాల్ చెప్పారు. ప్రస్తుతం 50 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ ఎగుమతులు 2030వ సంవత్సరానికల్లా 100 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని భావిస్తున్నామన్నారు. సోమవారం నాడిక్కడ ఇండస్‌ఫుడ్ షో 2024 కార్యక్రమంలో భర్తావాల్ మాట్లాడుతూ రెడీ-టూ-ఈట్ ఫుడ్ తదితర విభాగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, దిగుమతి దేశాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ప్రమాణాల్ని పెంచుకోవడంపై దృష్టి నిలపాలని పరిశ్రమకు సూచించారు. ఈ షోను వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ప్రారంభిస్తూ బియ్యం, గోధుమ, చక్కెర తదితర ఎగుమతులపై నియంత్రణలు విధించినప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వ్యవసాయ ఎగుమతులు గత ఏడాది స్థాయిలోనే 53 బిలియన్ డాలర్లకు చేరతాయని చెప్పారు. కొన్ని ఎగుమతులను నియంత్రించడంతో 4-5 బిలియన్ డాలర్ల మేర ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్టు కొద్ది రోజుల క్రితమే వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి పేర్కొన్న సంగతి తెలిసిందే.

# 2.5 లక్షల కోట్ల నష్టం!

## భారత్‌పై ఎర్ర సముద్రం ఎఫెక్ట్

## ఈ ఆర్థిక సంవత్సరం దేశీయ ఎగుమతులు

## 7 శాతం తగ్గవచ్చున్న అంచనాలు

**న్యూఢిల్లీ,**

ఎర్ర సముద్రం ప్రభావం.. భారతీయ వర్తక, వాణిజ్యంపై గట్టిగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చున్న అంచనాలు వినిపిస్తున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈ 2023-24లో 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చుని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చుని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి.అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనుకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటిక భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఇక గత నెల ప్రథమార్ధంతో పోల్చితే ఇప్పుడు ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తుచేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది.

## ఎర్ర సముద్రంలో ఏం జరుగుతోంది?

ఇరాన్ అండదండలతో రెచ్చిపోతున్న హౌతి తిరుగుబాటుదారులు.. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై విరుచుకుపడుతున్నారు. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే వారధే ఈ ఎర్ర సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్-మండేబ్ జలసంధి. 30 కిలోమీటర్ల వెడల్పుండే ఈ బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని రీతిలో ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఏకంగా హెలీక్యాప్టర్ ద్వారా నౌకపై దిగి, తమ అధీనంలోకి సదరు షిప్‌ను తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్-లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. మరికొన్ని కంటైనర్ల ధరల్ని బాగా పెంచి నడిపించే సాహసం చేస్తున్నాయి. ఈ పరిణామం యావత్తు ఆసియా-ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తున్నది. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. కాగా, నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్ లక్ష్యంగా చేసుకున్నారు. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు.

## భారత్‌కు వచ్చిన నష్టమేమిటి?

హౌతి తిరుగుబాటుదారుల దుశ్చర్యతో హిందూ మహాసముద్రంలో భాగమైన అరేబియా సముద్రం ద్వారా భారత్ నుంచి ఐరోపా, అమెరికా ఈస్ట్ కోస్ట్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు జరిగే వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. మెడిటరేనియన్ సముద్ర తీరంలోని ఆయా దేశాలకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధి ద్వారా ఎర్ర సముద్రం మీదుగా సూయెజ్ జలసంధి నుంచే భారతీయ ఎగుమతులు చేరుతున్నాయి. అలాంటిది బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపై హౌతి తిరుగుబాటుదారుల దాడులు జరుగుతుండటంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో ఈ రూట్‌కు ప్రత్యామ్నాయం.. కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి వెళ్లడమే. ఇలా వెళ్తే 6వేల కిలోమీటర్ల దూరం పెరుగుతుంది. అదనంగా 10 రోజులు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకు మరో 10 లక్షల డాలర్లదాకా ఇంధన ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో బీమా వ్యయం కూడా భారంగానే తయారవుతుంది. ఇక ఇదే మార్గం గుండా భారత్‌కు ముడి చమురు దిగుమతులూ జరుగుతున్నాయి. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, భారత్‌కు వస్తున్న క్రూడాయిల్ నౌకలపై హౌతి రెబల్స్.. డ్రోన్లతో దాడులు జరిపారన్న వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని భారత ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉన్నది. మరోవైపు హౌతి రెబల్స్‌ను అడ్డుకునేందుకు సౌదీ అరేబియాతో కలిసి అమెరికా సైన్యం రంగంలోకి దిగవచ్చున్న సమాచారం కూడా ఉన్నది. ఇదే జరిగితే పరిస్థితులు ఇంకే వైపు మళ్లుతాయోనన్న ఆందోళనలు వ్యాపార వర్గాల్లో ఉన్నాయి.



# 200 కోట్లు.. 12 మాడళ్లు

## 2024లో భారీ లక్ష్యాలను నిర్దేశించుకున్న మెర్సిడెజ్ బెంజ్

**న్యూఢిల్లీ,**

జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్..దేశీయ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. 2023లో 17,408 యూనిట్ల వాహనాలను విక్రయించిన సంస్థ..ఈ ఏడాదిపై గంపెడు ఆశ పెట్టుకున్నది. దేశీయంగా లగ్జరీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది దేశీయ మార్కెట్లోకి 12 కొత్త మాడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నూతన వాహనాలు, డిజిటలైజేషన్, ఉత్పత్తి కోసం రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టబోతున్నట్టు మెర్సిడెజ్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో సంతోష్ అయ్యర్ తెలిపారు. వీటిలో మూడు ఎలక్ట్రిక్ వాహనాలతోపాటు టాప్ ఎండ్ వాహనాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.వీటి ధర రూ.1.5 కోట్ల కంటే అధికంగా ఉండనున్నాయన్నారు. దేశీయ ఆటోమొబైల్ మార్కెట్లోకి అడుగుపెట్టి 30 ఏండ్లు పూర్తైందని, ఇప్పటి వరకు రూ.3 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టినట్టు ఆయన చెప్పారు. దీంట్లోభాగంగానే ఈ ఏడాది కొత్త మాడళ్లను అభివృద్ధి చేయడానికి పుణె ప్లాంట్ రూ.200 కోట్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. గడిచిన మూడేండ్లుగా భారత్‌లో కంపెనీ విక్రయాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని, 2022లో 15,822 యూనిట్లు, 2023లో 17,408 యూనిట్లు అమ్ముడయ్యాయని తెలిపారు. ప్రస్తుతం కంపెనీ చేతిలో 3 వేల ఆర్డర్లు ఉన్నాయని, వీటిని త్వరలో కస్టమర్లకు అందచేయనున్నట్లు ప్రకటించారు.

## మార్కెట్లోకి నయా జీఎల్ఎస్ మాడల్




మార్కెట్లోకి నయా జీఎల్ఎస్ లగ్జరీ ఎస్‌యూవీని విడుదల చేసింది. పెట్రోల్, డీజిల్ వెర్షన్లలో లభించనున్న ఈ కారు రూ.1.32 కోట్లు, రూ.1.37 కోట్ల ధరలో లభించనున్నాయి. మల్టీ-జోన్ ట్కక్లైమేట్ కంట్రోల్, డ్యూయల్-డిజిటల్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. 3 లీటర్ డీజిల్, పెట్రోల్ ఇంజిన్‌తో రూపొందించిన ఈ కారు బీఎండబ్ల్యూ ఎక్స్7, ఆడీ క్యూ8, రేంజ్‌రోవర్ స్పోర్ట్, వోల్వో ఎక్స్‌సీ90లకు పోటీగా విడుదల చేసింది.

# ఈ-కేవైసీతో పరేషాన్




వంట గ్యాస్ ఈ-కేవైసీ కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్ల కార్యాలయాల వద్ద ఉదయం నుంచే రద్దీ కనిపిస్తున్నది. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నవారు గంటల తరబడి లైన్లలో వేచి ఉంటున్నారు. ఉజ్వల పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారు, సాధారణ కనెక్షన్ ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ రావాలంటేఈ-కేవైసీ తప్పనిసరి. అయితే ఇది పూర్తి చేసేందుకు ఎటువంటి గడువు విధించలేదు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు నియమ నిబంధనలు రూపొందించలేదు. ఎవరెవరు ఈ పథకానికి అర్హులు.. ఏ ప్రాతిపదికన అమలు చేస్తారో స్పష్టత ఇవ్వలేదు. కానీ, రూ.500కే గ్యాస్ రావాలంటే ఈ-కేవైసీ చేయించుకోవాలనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జోరందుకున్నది. దీంతో గ్యాస్ వినియోగదారులు ఏజెన్సీలకు పెద్దఎత్తున తరలుతున్నారు. ఈ-కేవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా.. దీనికి ఎక్కువ సమయం పడుతున్నది. ఒక్కొక్కరికి స్కానింగ్ చేసేందుకు 10 నుంచి 15 నిమిషాలు పడుతున్నది. దీంతో రోజంతా పనులు వదులుకొని గ్యాస్ ఏజెన్సీల వద్దనే వేచి ఉండాల్సి వస్తున్నది. రద్దీ దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ- కేవైసీ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉన్నది. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఈ-కేవైసీ పూర్తిచేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నాయి. మీ సేవ కేంద్రాల్లోనూ ఈ విధంగా సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలికంగా అదనపు సిబ్బందిని నియమించుకొని ప్రక్రియను వేగవంతం చేయాలి. తద్వారా సమయం ఆదా అవుతుంది. ప్రజలకు ఉపశమనం కలుగుతుంది.

# ఇక భారతీయ విద్యార్థులు బ్రిటన్‌కెళ్లడం అంత వీజీ కాదు.. ఎందుకంటే..?!

భారతీయులు సహా తమ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యాకోర్సులు అభ్యసించడానికి వచ్చే విదేశీ విద్యార్థులకు బ్రిటన్ కొత్త వీసా నిబంధనలు అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఇప్పటి నుంచి విద్యార్థులు తమ విద్యార్థి వీసాపై వారి కుటుంబ సభ్యులను తీసుకురావడంపై నిషేధం విధించింది. అయితే పీజీ రీసెర్చ్, ప్రభుత్వ స్కాలర్‌షిప్ అందుకునే విద్యార్థులకు మినహాయింపు ఉంటుందని బ్రిటన్ తెలిపింది. విదేశీయుల వలసలకు అడ్డుకట్ట వేయడానికే విద్యార్థుల వీసా నిబంధనలను కఠినతరం చేసినట్లు వెల్లడించింది.ఇటీవలి కాలంలో బ్రిటన్‌లో ఉన్నత విద్యాభ్యాసానికి వస్తున్న విదేశీ విద్యార్థులు తమకు కుటుంబ సభ్యులను వెంట తెచ్చుకోవడం ఎక్కువైంది. 2019 నుంచి ఇప్పటి వరకు 930 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. 2019 సెప్టెంబర్‌లో 14,839 వీసాలు జారీ చేస్తే, గతేడాది సెప్టెంబర్ నాటికి జారీ చేసిన వీసాల సంఖ్య 1.52 లక్షలకు పెరిగిందని బ్రిటన్ స్టాటిస్టిక్స్ కార్యాలయం తెలిపింది. దీంతో విదేశీయుల అక్రమ వలసలను నియంత్రించేందుకు సన్నద్ధమైంది.విదేశాల నుంచి భారీ వలసలను నియంత్రిస్తామని బ్రిటన్ వాసులకు ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని బ్రిటన్ హెూంమంత్రి జేమ్స్ క్లేవరీ చెప్పారు. సుమారు మూడు లక్షల మంది విదేశీయుల వలసలను నిరోధించడానికి వ్యూహం సిద్ధం చేశామన్నారు. విదేశీయులు తమ దేశంలో పని చేయడానికి విద్యార్థి వీసాను బ్యాక్ డోర్ రూట్‌గా ఎంచుకుంటున్నారని గతేడాది మేలో నాటి బ్రిటన్ హెూంమంత్రి సుయెల్లా బ్రేవర్మన్ ఆరోపించారు. ఈ అక్రమ వలసల నిరోధానికి వీసా నిబంధనలు కఠినతరం చేస్తామని అప్పట్లో చెప్పారు.



# హెూదాపై జాతీయ పార్టీల జలకాలాట

**2024, జనవరి 4న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జల్‌శక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశారు. వాళ్లు సదరు మంత్రిని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వాలని కోరినట్టు పలు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ%ాా% 'దేశంలోని ఏ ప్రాజెక్టుకు ఇప్పుడు జాతీయ హెూదా ఇవ్వడం లేదు. కానీ, ఏదేని పథకం కింద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి దాని అంచనాలో 60 శాతం నిధులు ఇస్తామని షెకావత్ హామీ ఇచ్చారు' అని ప్రకటించడం విడ్డూరం.మన్మోహన్ నేతృత్వంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీ విభజన చట్టంలో**



**భాగంగా తెలంగాణలో కూడా కృష్ణా నదిపైన నిర్మించేటువంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హెూదా అంశానికి చట్టబద్ధత కల్పిస్తే బాగుండేది. కానీ యూపీఏ ప్రభుత్వం అలా చేయలేదు. ఆ నిర్ణయం తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది. నాడు తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తే, రాష్ట్రంలో గెలిచిన నలుగురు బీజేపీ ఎంపీలు నేటికీ రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. వాళ్లు ఎంపీలుగా గెలిచి ఐదేండ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడం పక్కనపెడితే కనీసం ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయహెూదా తీసుకురాలేకపోయారు.**

2014లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అప్పటివరకు ఉన్నటువంటి ఏఐబీపీ, ఆర్ఆర్ఆర్ వంటి పథకాలను ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై)గా మార్చింది. పీఎంకేఎస్‌వై పథకం కింద చిన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులు, డైవర్షన్ కెనాల్స్, ఫీల్డ్ చానెళ్లు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలను నిర్మించేందుకు రాష్ట్రాలకు కేంద్రం నిధులు అందిస్తున్నది. అదేవిధంగా రైతులకు డ్రిపులు, స్ప్రింక్లర్లు, రెయిన్‌గన్నులు ఏర్పాటు చేసుకోవడానికి ఈ పథకం ద్వారా సాయం చేస్తున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం నమ్మశక్యంగా లేదు. ఎందుకంటే పీఎంకేఎస్‌వై పరిధిలో అంత పెద్ద మొత్తంలో నిధులు ఉండవనేది జగమెరిగిన సత్యం. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన చూసిన తర్వాత నేను ఒక్కసారిగా పదేండ్లు వెనక్కి వెళ్లాను. పద్నాలుగేండ్ల సుదీర్ఘ పోరాటాల అనంతరం 2014లో తెలంగాణ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నేరవేరింది. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నాతో పాటు ఎంతోమంది ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరిగెత్తించేందుకు తమ వంతు కృషిచేశారు. తత్ఫలితంగానే రాష్ట్రాన్ని పాలించమని తెలంగాణ ప్రజలు రెండోసారి కేసీఆర్ నాయకత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలబెట్టారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కేసీఆర్ నేతృత్వంలో జరిగిన రాష్ట్రాభివృద్ధికి నిదర్శనం. అయితే ఇప్పుడు ప్రాజెక్టులు-వాటి జాతీయ హెూదా విషయమై చర్చిద్దాం.స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లలో దేశంలో ఇప్పటివరకు మంజూరైన జాతీయ ప్రాజెక్టులు 17. అందులో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రెండేసి జాతీయ ప్రాజెక్టులు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, యూపీ, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఏపీ, అసోం, కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కో జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. హిమాచల్/ ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఒక ఉమ్మడి జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. దేశంలో 28 రాష్ట్రాలుంటే 11 రాష్ట్రాల్లో మాత్రమే జాతీయ ప్రాజెక్టులున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ మొదలు అప్పటి కేంద్ర జలవనరుల శాఖమంత్రులు ఉమాభారతి, నితిన్ గడ్కరీ, గజేంద్ర షెకావత్ దాకా రాష్ట్రంలోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వాలని చాలాసార్లు విన్నవించుకున్నాం. సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలసి అనేకసార్లు లేఖలు రాశాం. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మోదీకి ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. అయినా మా విన్నపాలను కేంద్ర ప్రభుత్వం చెవికెక్కించుకోలేదు. ఒక్క తెలంగాణకే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వాలని పోరాటం చేసిన ఘనత ఉద్యమ నాయకుడైన కేసీఆర్‌ది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు పథకాలను రూపొందించింది. పరాయి పాలనలో జరిగిన అన్యాయాన్ని సవరించడానికి అప్పటి ప్రభుత్వం తీవ్రంగా శ్రమించింది. కేసీఆర్ నేతృత్వంలో నాతో పాటు అప్పటి ఎంపీలందరం కలిసి కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన వాటా కోసం పార్లమెంటులో పెద్ద ఎత్తున పోరాటం చేశాం. చాలాసార్లు పార్లమెంటును సాగకుండా చేసిన సందర్భాలున్నాయి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం 2014 తర్వాత ఏ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదని చెప్పుకొంటూనే ఎన్నికలు వచ్చిన రాష్ట్రంలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇస్తూ లబ్ధి పొందే ప్రయత్నం చేసింది. 2021లో ఉత్తరప్రదేశ్‌లోని సరయూనహర్ ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ హెూదా కల్పించింది. అనంతరం 2022లో యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగగా యోగి సర్కార్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. యూపీలో ఒక ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించి అధికారంలోకి వచ్చిన బీజేపీ కర్ణాటకలోనూ అదే ఫార్ములాను పాటించింది. అందులో భాగంగానే కర్ణాటకలోని అప్పర్‌భద్రా ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇస్తున్నట్టు ప్రకటించి ఎన్నికలకు పోయింది. అయితే ఇక్కడ బీజేపీ బొక్కబోర్లా పడ్డది. అయినప్పటికీ తాజాగా జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో ఇదే ఫార్ములాను బీజేపీ మరోసారి నమ్ముకున్నది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు లబ్ధి చేకూరేవిధంగా 'ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్' ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించి ఎన్నికల బరిలో దిగింది. తత్ఫలితంగా బీజేపీ ఆయా రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకున్నది.ఇదిలా ఉంటే.. 2024 జనవరి 4న విలేకరుల సమావేశంలో అసలు విషయం బయటపడింది. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ 'దేశంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వడం' లేదని చెప్పినప్పుడు ఒక విలేకరి కర్ణాటక ప్రాజెక్టుకు జాతీయహెూదా కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటక ప్రాజెక్టుకు ప్రకటించిన జాతీయ హెూదాను వెనక్కితీసుకున్నామని ఆ సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్%ాా% సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సమక్షంలో ప్రకటించడం విడ్డూరం. అయితే దీనివెనుక ఉన్న మతలబు ఏమంటే%ాా% కర్ణాటకలో బీజేపీ ఓటమికి ప్రతీకారంగానే అక్కడి ప్రాజెక్టుకు జాతీయ హెూదా రద్దు చేశారని స్పష్టమవుతున్నది.కాంగ్రెస్ నాయకులకు గానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గానీ నేను చెప్పొచ్చేదేమంటే%ాా% తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఇకనైనా ఆపండి. రాష్ట్రంలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించేదాన్క కాంగ్రెస్ నాయకులు పోరాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నా. 2014లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని తీసుకువచ్చింది. నాడు గోదావరి నదిపై నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందని చెప్పింది. అదే కాంగ్రెస్ ప్రభుత్వం నాడే ఆ ప్రాజెక్టు జాతీయ హెూదాకు సంబంధించి చట్టబద్ధత కల్పించింది. అందుకే ఇప్పటికీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిధులు సమకూర్చుతున్నది. నిధులు సమకూర్చాలి కూడా. ఎందుకంటే పార్లమెంటు సాక్షిగా పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా లభించింది కాబట్టి. నాడే మన్మోహన్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో కూడా కృష్ణా నదిపైన నిర్మించేటువంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హెూదా అంశానికి చట్టబద్ధత కల్పిస్తే బాగుండేది. కానీ యూపీఏ ప్రభుత్వం అలా చేయలేదు. ఆ నిర్ణయం తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది. నాడు తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తే, రాష్ట్రంలో గెలిచిన నలుగురు బీజేపీ ఎంపీలు నేటికీ రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. వాళ్లు ఎంపీలుగా గెలిచి ఐదేండ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడం పక్కనపెడితే కనీసం ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయహెూదా తీసుకురాలేకపోయారు. ఇప్పటికైనా కృష్ణా నదిపై నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నా.

# అన్నిటా మిన్నగా నిలిచిన మహిళామణులు

ఈ ఏడాది.. ఆమెదే! అన్నిటా మిన్నగా నిలిచింది అతివే!! తాను ఇంటికి మాత్రమే పరిమితం కాదనీ అనితర సాధ్యాలకు దిక్సూచిననీ మహిళ నిరూపించుకుంది. సంపదలో మహాలక్ష్మి ఆవిడే! భారతీయ రైల్వేను నడుపుతున్నదీ ఆవిడే!! ఒకరు చిరుధాన్యాలకు చిరునామాగా నిలిస్తే%ా% ఇంకొకరు సమాజ సేవకే జీవితాన్ని అంకితమిచ్చారు. ఒకరు సివంగిలా కదనరంగంలో కాలుదువ్వితే.. వేరొకరు ఖడ్గమృగాలకు రక్షణగా నిలుస్తున్నారు. ఇలా అన్ని రంగాల్లోనూ స్త్రీ శక్తి ప్రకటితమైన సంవత్సరంగా 2023 నిలిచిపోతుంది. చట్టసభల్లో అతివలు తమ వాటాను అందుకున్న సంవత్సరమూ ఇదే కావడం విశేషం. విభిన్న రంగాల్లో, వినూత్న మార్గాల్లో దూసుకుపోయి తెగువ చూపిన మగువల విజయాలను స్మరించుకుంటూ ఈ అతివ నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుదాం.



### మనసున్న సంపన్నురాలు

భారతదేశంలో సంపన్న మహిళ సావిత్రీబాయి జిందాల్. 2023లో ఎక్కువ ఆదాయం ఆర్జించిన వారి జాబితాలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ఈ విషయాన్ని తెలిపింది. ఈ క్రమంలో వ్యాపార దిగ్గజాలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ కూడా ఆమెకంటే తక్కువ మొత్తమే సంపాదించారు. ఈ ఏడాదిలో ఆమె 9.6 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు. ప్రస్తుతం ఓపీ జిందాల్ గ్రూప్ సంస్థలకు సావిత్రి చైర్మన్‌గా ఉన్నారు. ఆమె 1950లో అసోం రాష్ట్రంలో జన్మించారు. జిందాల్ సంస్థల పగ్గాలు చేపట్టడానికి ముందు ఆమె భర్త ఓపీ జిందాల్‌కు అన్ని విధాలుగా చేయూతను అందించారు. 4 బిలియన్ల డాలర్లతో ఆమె 2016లో సంపన్న భారతీయుల్లో 16వ స్థానంలో ఉండేవారు. ఇప్పుడు 5వ స్థానానికి చేరుకున్నారు. 2005లో ఓపీ జిందాల్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. అలా తన 55వ ఏట ఎలాంటి వ్యాపార శిక్షణ లేకుండానే జిందాల్ గ్రూప్ నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఆమె దీక్షాదక్షతల వల్ల జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ విభిన్న రంగాలకు విస్తరించింది. అపారమైన వృద్ధిరేటు సాధించింది. వ్యాపారవేత్తగా లాభాలను ఆర్జిస్తూనే సావిత్రి తమ కంపెనీల్లో ఉద్యోగాల సృష్టికి



ప్రాధాన్యమిచ్చారు. సమాజ సంక్షేమ కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చారు. నాయకత్వం పాత్రలో స్త్రీలు కూడా రాణించగలరని నిరూపించారు. వివిధ కార్యకలాపాలతో స్త్రీ సాధికారతకు చురుగ్గా మద్దతునిస్తున్నారు. సావిత్రీబాయి 2005లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. భర్త మరణానంతరం హర్యానా శాసనసభకు ఎన్నికయ్యారు. ఓపీ జిందాల్ గ్రూప్ చైర్మన్‌గా సావిత్రి ఉక్కు, సిమెంట్, విద్యుత్, మౌలిక వసతుల రంగాల్లో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌ను విజయపథంలో నడిపిస్తున్నారు.

### బాలికల భవిష్యత్తుకు హామీ

విద్యారంగంలో అత్యున్నత సేవలు అందించినవారికి వైజ్ పురస్కారం ఇస్తారు. దీన్ని ఖతార్ ఫౌండేషన్ ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది మనదేశంలో గ్రామీణ బాలికలు బడిబాట పట్టడానికి దీక్షతో కృషిచేస్తున్న సఫీనా హుస్సేన్ ఈ పురస్కారం అందుకున్నారు. ఆమె బాలికా విద్య కోసం ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ప్రస్తుతం ఈ సంస్థ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని 24వేల గ్రామాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ప్రభుత్వం, స్థానికులతో కలిసి సఫీనా చదువు మానేసిన అమ్మాయిలను మళ్లీ బడి బాట పట్టించేందుకు కృషి చేస్తున్నారు. అలా ఇప్పటివరకు పద్నాలుగు లక్షల పైచిలుకు మంది ఆడపిల్లలు తిరిగి బడుల్లో చేరేలా కృషిచేశారు. మరో పంతొమ్మిది లక్షల మందికి ప్రత్యామ్నాయ విద్యా వసతులు అందుబాటులోకి తెచ్చారు. “నాకు ఈ గుర్తింపు దక్కడం అరుదైన గౌరవంగా భావిస్తాను. బాలికల కోసం కృషి చేస్తున్న మా అందరి విజయమిది” అంటారు సఫీనా. ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్టమైన సమస్యలకు అమ్మాయిలు బాగా చదువుకోవడమే గొప్ప పరిష్కారం అన్నది ఆమె నిశ్చితాభిప్రాయం. అంతేకాదు చదువుకోవడం అమ్మాయిలకు సహజమైన హక్కు అంటారు. ఈ లక్ష్యం దిశగా ఎడ్యుకేట్ గర్ల్స్ నిబద్ధతతో ముందుకు సాగుతున్నదని సఫీనా చెబుతారు. ఇక బడి మానేసిన బాలికలను గుర్తించడానికి ఆమె ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వాడుకుంటున్నారు. అయితే, సాంకేతికతను ఎంతగా వాడుకున్నప్పటికీ మానవీయ కోణం ఉండాల్సిందే అంటారామె. వచ్చే పదేండ్లలో కోటి మంది బాలికలకు మంచి విద్య అందేలా కృషిచేయడం తమ లక్ష్యమంటున్నారు సఫీనా. కేవలం చదువుకోవడం మాత్రమే కాకుండా బాలికలకు ఉద్యోగం, నైపుణ్య అవకాశాల కల్పనపైనా దృష్టిపెడతామని ఆమె పేర్కొన్నారు. భారతదేశ బాలికలకు అపారమైన అవకాశాలు, బంగారు భవిష్యత్తుకు ఎడ్యుకేట్ గర్ల్స్ హామీ ఇస్తుంది.

### తెలంగాణ నుంచి తొలి నర్సు

తేజావత్ సుశీల తెలంగాణ నుంచి నేషనల్ ఫ్లారెన్స్ నైటింగేల్ పురస్కారం అందుకున్న తొలి నర్సు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం సుశీల సొంతూరు. ఆమె భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆగ్జిలరీ నర్స్ అండ్ మిడ్‌వైఫ్ (ఏఎన్ఎం)గా పనిచేస్తున్నారు. స్థానికంగా ఉండే గొత్తికోయ ఆదివాసులకు 25 ఏండ్లకు పైగా వైద్యసేవలు అందిస్తున్నందుకుగాను ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. తమ పల్లెలో కళాశాల విద్య వరకు వెళ్లిన తొలి మహిళ కూడా సుశీల కావడం గమనార్హం. “రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది” అని తన సంతోషాన్ని పంచుకుంటారు సుశీల. నర్సుగా ఎంతోమంది శిశువులకు సుశీల ఊపిరిపోశారు. అయితే, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆమె 19 సంవత్సరాల కూతురు మరణించడం దురదృష్టకరం. “అవార్డుకు దరఖాస్తు పెట్టమన్నది నా కూతురే. నా అవార్డును తనకే అంకితం చేస్తున్నాను. ఈ సమయంలో మా అమ్మాయి లేదన్న సంగతి నమ్మలేకపోతున్నాను” అంటారు సుశీల. వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందించిన నర్సుల కోసం ప్రత్యేకంగా ఫ్లారెన్స్ నైటింగేల్ పేరుమీదుగా భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ 1973 నుంచి ఈ పురస్కారం ఇవ్వడం మొదలుపెట్టింది.



### ఆస్కార్ ఏనుగంత కథ వెనుక

ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రాల జాబితాలో ‘ది ఎలిఫెంట్ విస్పరర్స్’కు ఈ ఏడాది ప్రపంచ సినీ రంగంలో ప్రతిష్ఠాత్మక పురస్కారం ఆస్కార్ దక్కింది. ఈ చిత్రానికి కార్తికి గోన్సాల్వెజ్ దర్శకత్వం వహించగా, గునీత్ మోంగా కపూర్ నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. గునీత్ నిర్మించిన ‘పీరియడ్. ఎండ్ ఆఫ్ సెంటెన్స్’ అనే డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌కు 2019లో కూడా ఆస్కార్ లభించడం విశేషం. ఇక ‘ది ఎలిఫెంట్ విస్పరర్స్’ కథ తమిళనాడులోని ముదుమలై పులుల అభయారణ్యం నేపథ్యంలో సాగుతుంది. ఈ అడవిలో అనాథలైన రెండు ఏనుగులను బెల్లీ, బొమ్మన్ దంపతులు ప్రేమగా పెంచి పెద్దచేసిన సంఘటన ఈ డాక్యుమెంటరీకి ప్రేరణనిచ్చింది. “ది ఎలిఫెంట్ విస్పరర్స్ భావోద్వేగాలను బాగా పండిస్తుంది. ఇంకా బేషరతు ప్రేమకు ఉదాహరణగా నిలిచే ‘ఏనుగంత’ కథ ఇది” అంటారు గునీత్ మోంగా.



### రైల్వేలకు పెద్దదిక్కుగా

భారతీయ రైల్వేలది 166 ఏండ్ల చరిత్ర. అంతేకాదు ప్రపంచంలో అతి ఎక్కువమంది ఉద్యోగులను కలిగిన సంస్థల్లో మన రైల్వే ఒకటి. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న భారతీయ రైల్వేకు ముఖ్య కార్యనిర్వాహక అధికారులు (సీఈవో)గా పనిచేసిన వాళ్లందరూ పురుషులే. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టీఎస్) అధికారి జయ వర్మ సిన్హా తొలిసారిగా భారతీయ



రైల్వేలకు చైర్మన్, సీఈవోగా నియమితులయ్యారు. ఈ స్థానానికి చేరుకున్న తొలిమహిళగా రికార్డు సృష్టించారు. ఈ పదవిలో ఆమె 2024 ఆగస్ట్ 31వరకు కొనసాగనున్నారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న జయ వర్మ సిన్హా 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌లో ఉద్యోగిగా చేరారు. ఉత్తర రైల్వే, ఆగ్నేయ రైల్వే, తూర్పు రైల్వే విభాగాల్లో సేవలందించారు. కాగా, భారతీయ రైల్వే బోర్డుకు చైర్మన్, సీఈవో కాకముందు ఆమె ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్‌లో సభ్యురాలిగా ఉన్నారు. భారతీయ రైల్వే శాఖ తరపున సరకు, ప్రయాణికుల రవాణా బాధ్యతలను చూసుకున్నారు. అంతకుముందు రైల్వే బోర్డు ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ విభాగంలో అదనపు సభ్యురాలిగా ఉన్నారు. 35 ఏండ్ల ఉద్యోగ జీవితంలో జయ వర్మ సిన్హా భారతీయ రైల్వేలో వాణిజ్య, ఐటీ, విజిలెన్సు విభాగాల్లో వివిధ బాధ్యతలు చేపట్టారు. అంతేకాదు ఆగ్నేయ రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా నియమితులైన తొలి మహిళ రికార్డూ ఆమె పేరిటే ఉంది. బంగ్లాదేశ్‌లో నాలుగేండ్లు భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా ఉన్నారు. భారత్ బంగ్లా మధ్య నడుస్తున్న మైత్రి ఎక్స్‌ప్రెస్ ప్రారంభంలో ఆమె చొరవ కూడా ఉంది.

### ఘనమైన వీడ్కోలు

టెన్నిస్ ఆటలో భారతదేశ అమ్మాయిలకు స్ఫూర్తి ఎవరైనా ఉన్నారంటే%ా% సానియా మీర్జానే అని చెప్పాలి. 2003లో మొదటి డబ్ల్యూటీఏ టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొన్నప్పుడు సానియా వయసు కేవలం 16 ఏండ్లు. మరుసటి ఏడాది ఆమె దక్షిణాఫ్రికా క్రీడాకారిణి లీజల్ హ్యూబర్‌తో కలిసి డబ్ల్యూటీఏ డబుల్స్ టైటిల్ నెగ్గింది. ఇరవయ్యేండ్ల టెన్నిస్ జీవితంలో ఆమె 43 డబుల్స్, ఒక సింగిల్‌తో కలిపి మొత్తం 44 డబ్ల్యూటీఏ టైటిల్స్ గెలుచుకుంది. ఆరుసార్లు మిక్స్‌డ్ డబుల్స్, ఉమెన్ డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లనూ అందుకుంది. నాలుగుసార్లు ఒలింపిక్స్‌కు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించింది. ఈ ఏడాది మార్చిలో దుబాయి టెన్నిస్ చాంపియన్‌షిప్ సానియా క్రీడాజీవితంలో చివరి మజిలీగా నిలిచిపోయింది. అక్కడ ఆమెకు ఘనమైన వీడ్కోలు లభించింది. “ఏ క్రీడాకారుడికైనా అత్యున్నతమైన పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనేది కల. నేను దాన్ని సాకారం చేసుకున్నాను” అని భారతదేశం తరఫున ఆడినందుకు సానియా గర్విస్తుంది.

### చిరుధాన్యాల అమ్మ

నడిమిదొడ్డి అంజమ్మ ‘తెలంగాణ చిరుధాన్యాల మహిళ’ (మిల్లెట్ ఉమెన్ ఆఫ్ తెలంగాణ)గా పేరుగాంచారు. సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన అంజమ్మకు పదేండ్ల వయసులోనే పెండ్లయింది. అత్తగారింట్లో రైతు కూలీగా జీవితం మొదలుపెట్టారు. ఆ తర్వాత కౌలు రైతుగా మారారు. సేద్యంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యమిచ్చిన అంజమ్మ ఇప్పుడు పదెకరాల ఆసామి. ఈ ముచ్చట అలా ఉంచితే ఈ ఏడాది (2023) చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాలు పండిస్తున్న కొంతమంది గురించి ఓ ప్రత్యేక వెబ్ సంచిక విడుదల చేసింది. ఆ జాబితాలో అంజమ్మకూ చోటు దక్కింది. అలా తెలంగాణ పల్లె మహిళ అంతర్జాతీయ వార్తల్లో నిలిచింది. పన్నెండు రకాల చిరుధాన్యాలు పండించే అంజమ్మ దగ్గర దాదాపు 80 రకాల వర్షాధార పంటల విత్తనాలు ఉన్నాయి. స్థానికంగా దొరికే పంటల విత్తనాలు భద్రపరుస్తున్నందుకు ఆమెకు 2015లోనే కేంద్ర ప్రభుత్వం ‘ప్లాంట్ జీనోమ్ సేవియర్’ అవార్డు ఇచ్చి గౌరవించింది. “మేం విత్తనాలు అమ్మం. అవసరమైన వారికి పంట పండిన తర్వాత రెట్టింపు విత్తనాలు ఇచ్చే హామీతో ఇచ్చిపుచ్చుకుంటాం. అంతే! ఈ విధానం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరగడానికి ఉపకరిస్తుంది. మా సుస్థిర అభివృద్ధికి స్వావలంబన విధానాన్ని అనుసరిస్తున్నాం” అని తన విజయగాథను వినిపిస్తారు అంజమ్మ.

### అటవీ క్షేత్ర సంరక్షకురాలు

ఒంటికొమ్ము ఖడ్గమృగం పేరు చెప్పగానే అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్ గుర్తొస్తుంది. బ్రహ్మపుత్ర నది పరీవాహక ప్రాంతంలో నెలవైన ఈ జాతీయ ఉద్యానవనం 1,355 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందులో దాదాపు 2,600 ఖడ్గమృగాలు ఉన్నాయని అంచనా. వీటితోపాటు పులులు, ఏనుగులు, ఎన్నో రకాల జంతువులు, పక్షులకు ఇది ఆవాసం. 1905లో ఏర్పాటైన కజిరంగా నేషనల్ పార్కులో 118 ఏండ్లుగా పురుషులే ఫీల్డ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు. ఈ ఏడాది ఆగస్టులో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి సోనాలి ఘోష్ ఫీల్డ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్న తొలి మహిళగా ఆమె వార్తల్లో నిలిచారు. సైన్యాధికారుల కుటుంబంలో జన్మించిన సోనాలి చిన్నతనం నుంచే అడవులు, వన్యమృగ సంరక్షణ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. 2000–2003 మధ్యకాలంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ శిక్షణ పూర్తి చేసుకున్న సోనాలి తన బ్యాచ్‌లో టాపర్‌గా నిలిచారు.

### సైన్యంలోనూ అగ్రస్థానమే

అక్టోబర్ 8న ప్రయాగరాజ్ దగ్గర్లోని బమ్రౌలీలో 91వ భారతీయ వైమానిక దళ దినోత్సవం జరిగింది. అప్పుడు నిర్వహించిన పరేడ్‌ను తొలిసారిగా మహిళా అధికారి, గ్రూప్ కెప్టెన్ శాలిజా ధామి ముందుండి నడిపించారు. అంతేకాదు ఈ పరేడ్‌లో వైమానిక దళంలో కొత్తగా నియమితులైన ‘అగ్నివీర్ వాయు’ మహిళా సైనికులు కూడా పాల్గొన్నారు. అలా పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న దళం పాల్గొనడం కూడా తొలిసారి కావడం విశేషం. గ్రూప్ కెప్టెన్ శాలిజా ధామి హెలికాప్టర్ పైలట్. ఆమె 2003లో వాయుసేనలో విధుల్లో చేరారు. ఈ ఏడాది మార్చిలో ఆమె భారతీయ వాయుసేన పోరాట దళం అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన తొలి మహిళగా రికార్డు సాధించారు. ప్రస్తుతం ఆమె పశ్చిమ సెక్టార్ మిసైల్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఒక్క శాలిజ మాత్రమే కాదు%ా% భారతీయ నావికా దళంలో ఒక యుద్ధనౌకకు మార్గనిర్దేశం చేసే బాధ్యతల్లో కమాండర్ ప్రేర్ణా దేవస్థలి, వాయుసేనలో వీరోచిత పురస్కారం అందుకున్న వింగ్ కమాండర్ దీపికా మిశ్రా, ప్రపంచంలో అత్యంత ఎత్తయిన యుద్ధభూమి సియాచిన్‌లో తొలి మహిళా సైన్యాధికారిగా నియమితులైన కెప్టెన్ శివ చౌహాన్ మొదలైనవాళ్లు పురుషులకే ప్రత్యేకంగా భావించే సైనిక దళాల్లో అత్యంత కీలక బాధ్యతలు చేపట్టి 2023 సంవత్సరంలో వార్తల్లో ప్రముఖంగా నిలిచారు. నవతరం అమ్మాయిలకు స్ఫూర్తిప్రదాతలు అయ్యారు.

### నాగాలాండ్ నాయికలు

నాగాలాండ్ రాష్ట్రం 1963లో ఏర్పడింది. అప్పటినుంచి ఆ రాష్ట్ర శాసనసభకు మహిళలు ఎవ్వరూ ఎన్నిక కాలేదు. 2023 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా ఇద్దరు మహిళలు శాసనసభలో అడుగుపెట్టారు. సల్హవుతునో క్రూజ్, హెకానీ జఖాలు%ా% ఇద్దరూ అధికార నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. హెకానీ జఖాలు ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తిచేశారు. అమెరికాలో న్యాయశాస్త్రం చదువుకున్నారు. లింగ సమానత్వం కోసం కృషి చేసినందుకు జఖాలు భారత ప్రభుత్వ నారీ శక్తి పురస్కారం అందుకున్నారు. నాగాలాండ్ యువతను సాధికారత సాధించే దిశగా నడిపించడానికి ఆమె ‘యూత్‌నెట్’ అనే సంస్థను స్థాపించారు. సల్హవుతునో హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## వాడొక బ్రేకుల్లేని లారీ

గుంటూరు రౌడీ రమణ అతనిది కేర్‌లెస్ యాటిట్యూడ్. ఎవ్వరినీ లెక్కచేయడు. 'చూడంగానే మజా వచ్చిందా? హార్ట్‌బీట్ పెరిగిందా? ఈల ఏయాలనిపించిందా?..ఇదీ తన గురించి తాను ఇచ్చుకున్న ఇంట్రడక్షన్. ఇంతకి రౌడీ రమణ గుంటూరులో చేసే హంగామా ఏమిటో తెలియాలంటే 'గుంటూరు కారం' సినిమా చూడాల్సిందే. మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలకానుంది. ఆదివారం థియేట్రికల్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో గుంటూరు రమణగా మహేష్‌బాబు పాత్రను పరిచయం చేశారు.





## పవన్ కల్యాణ్ 'ఓజీ' చేతులు మారలేదు..

రీసెంట్‌గా బ్రో సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ ఆయన నుంచి వస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ఓజీ . రన్ రాజా రన్, సాహెూ చిత్రాల ఫేం సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా చేతులు మారినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను డీవీవీ సంస్థ భారీ మొత్తానికి పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అప్పగించినట్లు కథనాలు వచ్చాయి. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఫ్యాన్స్ నిజమే అనుకోని షేర్ చేయడం మొదలుపెట్టారు.



## వైట్ కలర్ డ్రెస్‌లో సెగలు పుట్టిస్తున్న భూమి పెడ్నేకర్..

## అప్పుడు నా గుండె పగిలింది : విజయ్ సేతుపతి

విజయ్ సేతుపతి నటించిన తాజా చిత్రం 'మెరీ క్రిస్మస్' ఈనెల 12న విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆస్కార్ నామినేషన్ల గురించి స్పందించారు. 'ఆస్కార్ నామినేషన్లకు ఎంపికైన చిత్రాల లిస్ట్‌లో 'సూపర్‌డీలక్స్' లేనందుకు నాతోపాటు చిత్రబృందమంతా బాధపడింది. ఆ క్షణం నా గుండె పగిలినంత పనైంది. నేను ఆ సినిమాలో ఉండడం వల్ల అది ఆస్కార్‌కు వెళ్లాలని కాదు.. నేను అందులో నటించకపోయినా నామినేట్ అవ్వాలని కోరుకునే వాడిని. మంచి చిత్రానికి ఆదరణ లభించాల నేది నా ఉద్దేశం. మధ్యలో ఏం జరిగిందనే దాని గురించి నేను మాట్లాడాలని అనుకోవడం లేదు' అని చెప్పారు. ఆ చిత్రంలో విజయ్ సేతుపతి ట్రాన్స్‌జెండర్ పాత్రలో నటించారు. ఇక తాజా చిత్రం 'మెరీ క్రిస్మస్', ఒక రాత్రి జరిగిన సంఘటన ఇద్దరి వ్యక్తుల జీవితాల ను ఎలా ప్రభావితం చేస్తుందనే థ్రిల్లర్ కథాంశంతో రూపొందింది. శ్రీరామ్ రాఘవన్ తెరకెక్కించారు.



# మిర్చి కనీస మద్దతు ధర 25 వేల రూపాయలు ప్రకటించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రైతులు పండించిన మిర్చి పంట క్వింటాకు 25 వేల రూపాయల కనీస మద్దతు ధర ప్రకటించి, మార్కెట్ దోపిడి అరికట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్ కుసుంబ బాబూరావు తదితరుల బృందం మిర్చి యార్డు పర్యటించి ధరల పరిస్థితి రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మిర్చి రేటు తగ్గడంతో తమకు తీవ్రంగా అన్యాయం జరిగిందని నాయకులతో తమ వేదనను వెలిబుచ్చారు కుంటి సాకులతో ధరలు తగ్గిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఐతం నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజు శ్రీనివాస్ జక్కా అశోక్ అన్నెబోయిన ప్రేమలత రవి వీరన్న బాబు కుమారస్వామి పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్స్ ను పంపిణి చేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

ఎమ్మెన్నార్ యువసేన ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు లి మర్రి నిరంజన్ రెడ్డి. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తన సొంత ఖర్చులతోలి ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు అందులో భాగంగా మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని గున్ గల్ మోడల్ స్కూల్, యాచారం హై స్కూల్, నంది వనపర్తి, మేడిపల్లి, కొత్తపల్లి, చింతపట్ల, చిన్నతుండ్ల, గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి 10/10 సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు, కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం మర్రి నిరంజన్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు,మరియు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దేంది రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, వెంకట్ రెడ్డి, పాశం జయప్రకాష్, కే బుచ్చయ్య, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఎదుల్ల జంగారెడ్డి, కౌన్సిలర్ ఉదయపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెన్నార్ యువసేన ప్రసిడెంట్ టేకుల కమలాకర్ రెడ్డి, ఎమ్మెన్నార్ యువసేన నాయకులు మహేష్ గౌడ్,తిరుమల రెడ్డి,బూర శివ గౌడ్,ధనరాజ్, నాని రెడ్డి,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మై భారత్ వికసిత్ భారత్ అనే అంశం పైన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీస్తు జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యశ్వంతపూర్ జనగాం లో ఉపన్యాస పోటీలు విజయ వంతమైనయని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి గారు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఫాదర్ విజయ్పాల్ రెడ్డి , పాల్గొని వారు మాట్లాడుతు యువత అవకాశాలను వినియోగించుకుని ఎదగాలని అన్నారు. అందుకు నెహ్రూ



యువ కేంద్రం మంచి వేదికని అన్నారు. పై అంశంపై నిర్వహించిన పోటీలో గణయన నజ్ జిల్లా స్థాయి విజేతగా నిలిచింది. విజేతను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జి సుధాకర్ డాక్టర్ పి యు అనిత, సయాబేగం విజేత నిర్నేతలగా అనగా జడ్జెస్ గా వ్యవహరించారు, నాగరాజు ఎక్స్ ఎన్ వై వి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టరు పోస్ట్టులు భర్తీ చేసి సిబ్బంది కొరత తీర్చాలి

## -సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య స్టాఫ్ నర్సు సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ కోరారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు ఏపీ చత్తీస్‌గడ్ రాష్ట్రాల్లోని సరిహద్దు ఐదారు జిల్లాల నుండి ప్రజలు రోగులు వైద్యం కోసం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వస్తారు. 550 పడకల సామర్థ్యంతో నడుస్తున్న ఈ ఆసుపత్రి అన్ని వైద్య విభాగాల్లో కలిసి కనీసం కలిపి 150 మంది వరకు శాశ్వత వైద్యులు ఉండాలి. మొత్తంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 433 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 67 మంది మాత్రమే ఉన్నారని ఇంకా 366పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులతో నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఉన్న జిల్లా జనరల్ ఆస్పత్రిని స్వయం ప్రతిపత్తితో నిర్వహిస్తున్నప్పటికీ పర్యవేక్షణ అధికారులు నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆయన తెలిపారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు పని చేసిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు పెండిరగ్‌లో వున్నాయని అన్నారు. ఆపరేషన్లు ఇతరత్రా సర్జరీలు ఆరోగ్య శ్రీ ద్వారా



నిర్వహిస్తున్నప్పటికీ సంబందిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరగడం వలన వైద్యులు ఆపరేషన్లను నిలిపేశారన్నారు. ఉస్మానియా తర్వాత అంతటి స్థాయిలో 7 కోట్లతో ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ లోనూ అరకొరగా ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఇక్కడ సర్జరీలకు స్టెంట్లు ఇంజక్షన్లు ప్రైవేటుగానే కొనుగోలు చేస్తుండగా ఆ బిల్లులు కూడా రాకపోతుండటం పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. దీంతో రోగులు రోజుల తరబడి వార్డుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. ఇప్పటివరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఎంఆర్ఐ తో పాటు ఇతర పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్ లకు రిఫర్ చేసేవారని వాటికి కూడా బిల్లులు పెండిరగ్ పడటంతో ల్యాబ్ వారు ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారని తెలుస్తుందని అత్యవసర విభాగాల్లో అవసరమైన వాటి పైన నిర్ణయాలు తీసుకోవటం అమలు చేయడంలో ఆసుపత్రి అధికారుల ఉదాసీనత సిబ్బందితో విభేదాలు వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. నెఫ్రాలజీ యూరాలజీ విభాగలపైన నిర్లక్ష్యం చేయడంతో ఆ విభాగాలన్నీ ఇప్పుడు మూతపడ్డాయి. ఈ సేవల కోసం వచ్చే ప్రజలు రోగులు జిల్లా ఆస్పత్రికి వచ్చి తిరిగి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళుతున్నారని ఆయన తెలిపారు. వైద్య విధాన పరిషత్ కింద పనిచేసిన వైద్య నిపుణులను, ఇటీవలే ప్రభుత్వం బదలీ చేసిందని 11 సివిల్ సర్జన్లను మరో 11మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్ల ను వైద్య విధాన పరిషత్ బలవంతంగా పంపించిందని దీనివలన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. ఇక్కడ క్యాజువాలిటీలో విధుల్లో ఉండాల్సిన వైద్యులు ప్రత్యేక నిపుణులు అందుబాటులో లేకపోవడం కేవలం ఎస్సార్ సీనియర్ రెసిడెన్సిలతో విధులు నిర్వహింపజేస్తుండటంతో వారు కేసులన్నీటిని హైదరాబాదుకు రిఫర్ చేయడం వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇలా ప్రాణాప్రాయ పరిస్థితులో వచ్చే రోగులకు ఇక్కడ వైద్య సేవలు అందకపోవడం రిఫర్ చేస్తున్న సందర్భంగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. ఓ రెండు నెలలుగా ఇక్కడకు వచ్చే రోగులకు ఈ పరిస్థితులు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయని ఇప్పటివరకు ఈ నిపుణులు మాతా శిశు సంరక్షణ కేంద్రంతో పాటు ఆస్పత్రిలో కీలక భాగాల్లో విధులు నిర్వహించారని అర్ధాంతరంగా వారందరిని బయటికి పంపించడంతో ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయని దీంతో మాతా శిశు కేంద్రంలో జనరల్ ఆస్పత్రి విభాగాల్లో వైద్యులు లేక నిస్తేజంగా ఉన్నదన్నారు. గతంలోలా సేవలు అందక పోవడంతో రోగులు నిరాశతో ప్రైవేటు హస్పటల్స్‌కు వెళ్తున్నారని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని రోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదల్కైన పేదలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఖాళీగా ఉన్న డాక్టర్లు నర్సింగ్ వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తి చేయాలని శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్ యస్.నవీన్ రెడ్డి దొంగల తిరుపతిరావు మీరా బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చర్మ సౌందర్యానికి కేరాఫ్ బ్యూటీ టచ్







## -యువతుల మహిళల అందాలను పెంచే బ్యూటీ పార్లర్లకు పెరుగుతున్న ఆదరణ

## -మెట్రో పాలిటన్ నగరాలకు ధీటుగా కాస్మొటిక్ రంగం

## -ఖమ్మంలో నూతన బ్యూటీ టచ్ బ్యూటీ పార్లర్ ప్రారంభం

## -సీఐ నేదునూరి అంజలి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

చర్మ సౌందర్య పెంపొందించేందుకు ఖమ్మంలోని నూతన బ్యూటీ టచ్ బ్యూటీ పార్లర్ కేరాఫ్ గా నిలుస్తుందని సీఐ నేదునూరి అంజలి 54 వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్రలు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మిఠాయిపొట్లం స్వీట్ షాప్ కాంప్లెక్స్ పైన నూతన బ్యూటి టచ్ బ్యూటి పార్లర్ను వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు దుర్బాకుల వినీషా ఎర్రనాగుల అనూషలు ఏర్పాటు చేయడం వారికి ఉన్న అనుభవంతో ఈరంగంను మరింత అభివృద్ధి పరచడంతో ఖమ్మం సిటీ మెట్రోపాలిటన్ నగరాలలో లభించే బ్యూటీ పార్లర్ సేవలను తీసుకురావడం కూడా హర్షనీయమని వారన్నారు. ప్రస్తుతమ్ మగవారికి ఆడవారికి ఒకే చోట బ్యూటి పార్లర్ సేవలు అందించబడటం మనం చూస్తున్నామని కానీ నిర్వాహకులు దుర్బాకుల వినీషా ఎర్రనాగుల అనూషలుమహిళల కోసం ప్రత్యేక బ్యూటీ టచ్ బ్యూటి పార్లర్ ను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లా హైదరాబాద్ కి తీసుపోని విధంగా అభివృద్ధిలో ముందు వరుసలోఉందని కాస్మొటిక్ రంగంలో కూడా నెంబర్ వన్ స్థానంలో నిలిచే విధంగా నిర్వాహకులు కృషి చేయడం సంతోషదాయకమన్నారు. అనంతరం బ్యూటి ట్రైనర్ బ్యూటి టచ్ మేనేజ్మెంట్ కొంగర రేవతి మాట్లాడుతూ మహిళలకోసం ప్రత్యేక%శీ%గా బ్యూటి టచ్ పార్లర్ను ఏర్పాటుచేయడం తెలంగాణలోనే ప్రధమమని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



**చేర్యాల,జనవరి 9 అక్షిత ప్రతినిధి:**

అయోధ్యలో అత్యంత మందిరముగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పట్టేలా శ్రీరామ స్మరణ దేశవ్యాప్తంగా మార్మోగేలా శ్రీ రామ మందిరం నిర్మాణం జరిగింది. ఈ రామ మందిరంలో శ్రీరాముని విగ్రహాన్ని ఈనెలలోనే ప్రతిష్టిస్తున్న సందర్భంగా, అయోధ్య శ్రీరామ అక్షింతలు మంగళవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాముని అక్షింతలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు భైరవభట్ల చక్రధర్, ఉల్లెంగల దేవదాసు, వెంకటాద్రి, మరియు ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల డేటా (సమాచారం )వేగంగా స్పష్టమైన వివరాలు నమోదు చేయాలి

## యాసంగి (సిఎంఆర్) బియ్యం లక్ష్యం

## 10 రోజుల్లో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హెచ్.శివలింగయ్య,

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జనగామ జిల్లా, దేవరుప్పల మండలం, మన్ పహాడ్, శ్రీ సాయి మోడ్రన్ రైస్ మిల్, లింగాల గణపురం మండలం కృష్ణాజి గూడెం శ్రీ విజయదుర్గా రైస్ మిల్లు ను తనిఖీ చేసి సిఎంఆర్ లక్ష్యాలను (10) రోజుల్లో పూర్తి చేయాలని మిల్లర్లను సిఎంఆర్ బియ్యం లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని,అట్టి రైస్ మిల్లుల లక్ష్యాలు పూర్తి చేయుటకు డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై అధికారిని నియమించినట్లు తెలిపారు. దేవరుప్పుల మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐకెపి సెంటర్లలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ కంప్యూటరికరీణ ను తనిఖీ చేశారు. దరఖాస్తు చేసుకున్న వివరాలను ఏలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని, సంబంధిత డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ నెల 17వ తేదీలోగా మొత్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు డిఈఓ రాము, హుస్సేన్, డీసీఎస్ఓ రోజా రాణి , ఉమామహేశ్వరరావు, హుస్సేన్, శ్రీనివాస్, దేవ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**సిద్దిపేట అక్షిత ప్రతినిధి.**

ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా లో %మీూా% లుగా పోటీ చేసిన అభ్యర్థిలతో హైదరాబాద్ లో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో భాగంగా సిద్దిపేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కు కృషి చేయాలని ఈ బాధ్యత నియోజకవర్గ ఇంచార్జ్ ల పై ఉంటుంది అని, ఈ ఎన్నికల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మరియు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్. %వీూజ, గూజ% ఎన్నికల లో గెలుపుకు కృషి చేయాలి అని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీ లు వేసి పార్టీ కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపునిచ్చారు. పోటీ చేసిన అభ్యర్థులు ప్రజల్లో ఎక్కువ సమయం కేటాయించి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకరవాలని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గురించి ఎవరైతే దరఖాస్తులు పెట్టుకున్నారో. ఆ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందేలా చూడాలని పూర్తి బాధ్యత నియోజకవర్గ ఇన్చార్జులు తీసుకొని వారికి న్యాయం చేయాలి అని దిశ నిర్దేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి. నియోజకవర్గ నికి సంబంధించిన పూర్తి బాధ్యత అక్కడ ఉన్న పోటీ చేసిన అభ్యర్థిలది ఉంటుంది అని పార్టీకి ప్రభుత్వం నికి మధ్య వారధిగా నియోజకవర్గ ఇంచార్జి లు ఉంటారు అని రివ్యూ మీటింగ్ లో ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. పూజల హరికృష్ణ మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా సిద్దిపేట నియోజకవర్గ లో కచ్చితంగా పర్యటిస్తానని చెప్పడం జరిగింది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 10 జనవరి 2024
పేజీలు : 8

## బాండెడ్ లేబర్ నిర్మూలన లో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం




వార్త 7లో



## ఆహ్లాదం ఆనందం నింపిన భద్రాచలం డిపో ఉద్యోగుల వనభోజనాలు

వార్త 6లో

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

### - జడ్పీ సీఈవో అనిల్ కుమార్



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రొగ్రెస్సివ్ టీచర్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్ అంకుషావలి అధ్యక్షతన నూతన సంవత్సర 2024 కాలెండర్, డైరిని జనగాం జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి జడ్పీ సీఈవో అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. గౌరవ అథితులుగా బచ్చన్నపేట తహసిల్దార్ విశాలాక్షి , ఎం పీడీవో రఘురామకృష్ణ , నొడల్ అధికారి డి వి ఎల్ ఎన్ మూర్తి,...మిగతా 3లో



## బ్యాడ్మింటన్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ అధికారులు

వార్త 8లో

# ఒక్క కొడుకు ఉంటే కీడు

### జోరుగా వదంతులు

### వదంతులు... అబద్ధం

### ఎవరూ నమ్మొద్దు



వేదపండితులు సూర్యకుమార్ శర్మ

వార్త 8లో

# క్రీడా సామాగ్రి.... అందజేత

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గొౌర్రెకుంట జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో కీర్తి శేషులు ల్యాదెళ్ళ వినోద వర్ధంతి సందర్భంగా వారి భర్త దేవదాస్ వాలీబాల్స్, నెట్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, పి. ఈ. టీ. రఘువీర్, ఉపాధ్యాయ బృందం, ప్రభాకర్ రాజు, శ్రీదేవి,మాజీ ఎంపిటిసి పోలేపాక సుమన్ లు దాతకు కృతజ్ఞతలు తెలిపినారు.





## జర్నలిస్టుల హక్కుల సాధనకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

వార్త 6లో



# ఈ నెల 25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఈ నెల 25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్లు అధికారులతో ఖరీఫ్ 2022-23 సీజన్ కు సంబంధించి సిఎంఆర్ ...మిగతా 2లో



# ఎఫ్ఐసిఎస్ తనిఖీలు

వార్త 8లో

# కల్లుగీత కార్మికులందరికీ బైకులు ఇవ్వాలి

## కే జీ కె ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మంగళవారం రోజున తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, బచ్చన్నపేట మండల కేంద్రంలోని తాటి వనంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్చన్నపేట ఎస్సై కంకల. సతీష్, హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.
అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య.మాట్లాడుతు జనగామ జిల్లా కేంద్రంలో 5 ఎకరాల భూమి ని ఇచ్చి అందులో సర్దార్ సర్వాయి పాపన్న పేరు మీద మ్యూజియం ఏర్పాటు చేసి ఈ తరానికి ఆయన చరిత్రని తెలిసే విధానంగా చేయాలని కోరారు. అలాగేకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా గా పేరు మారుస్తామని చెప్పారు .వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా ఎక్సిగ్రేషియా 10 లక్షలు 30 రోజుల లోపు ఇస్తామన్నారు. తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషయా ఇవ్వాలని మెడికల్ బోర్డు విధానం తొలగించాలి. లైసెన్సు ఉన్న ప్రతి గీత కార్మికుడు వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా. ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని. పెన్షన్ ప్రస్తుతం ఇస్తున్న గీత కార్మికులతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4,000లు చేయూత పెన్షన్ ఇస్తామని, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వాటిని అమలు చేయాలని వారు కోరారు. అలాగేగీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం, కార్పొరేషన్ ని కి తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయడం, వృత్తిలో ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని, ప్రతి గ్రామానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్. జిల్లా కమిటీ సభ్యులు నల్లగోని బాలకిషన్ గౌడ్, బండ పల్లి శంకరయ్య గౌడ్, బొమ్మన రాజయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, బైరగోని వెంకటయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మల్లం అంజయ్య,కార్యదర్శి నల్లగొప్పుల రాములు, టి సి ఎస్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కోల రమేష్, కక్కర్ల రాజు,భాస్కర్, నల్లగోని దయాకర్,పోతుల ఆంజనేయులు, బాలగోని పరుశు రాములు, నరసయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రైస్ డెలివరీ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎఫ్సిఐ కి 182790 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 171754.900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా ఇంకనూ 11035.122 మెట్రిక్ టన్నులు అందజేయాల్సి ఉందన్నారు. బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 25 గడువు లోగా ఎఫ్ సిఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ అప్పగించే విషయంలో రైస్ మిల్లర్ల వారిగా ఎంత కేటాయింపు ఇప్పటికి అందజేసింది ఇంకనూ అందజేయాల్సిన దానిపై సమీక్షించారు.రోజూవారి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ మేరకు కార్యాచరణ చేయాలన్నారు.ఎఫ్సిఐ కి మనమే సిఎంఆర్ కోటా తీసుకొని అట్టి లక్ష్యాన్ని సాధించక పోతే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. లక్ష్యం చేరుకోకపోతే వచ్చే సంవత్సర కేటాయింపు తగ్గుతుందన్నారు. సిఎంఆర్ రైస్ అందజేతకు ఇక గడువు పొడిగింపు ఉండబోదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంత త్వరగా సిఎంఆర్ రైస్ అందజేస్తే అంత మంచిదని ఆయన అన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీ పై లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుకోసం బిజెపి యత్నాలు

## సవాళ్లు..ప్రతి సవాళ్లతో వేడెక్కిన కరీంనగర్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి**

ఉత్తర తెలంగాణలో టిఆర్ఎస్‌కు పట్టున్న కరీంనగర్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వేడి అందుకుంది. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అప్పుడే ప్రచారం మొదలు పెట్టారు. ప్రధానంగా వచ్చే ఎన్నికల్లో ఆయనకే టిక్కెట్ అని తేలిపోయింది. గత ఎన్ఇనకల్లో బండి విమర్శలు ప్రధానంగా బిఆర్ఎస్ అవినీతిపైనే సాగింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా సవాళ్లు ప్రతిసవాళ్లు విసురుకున్నారు. ఇప్పుడు కరీంనగర్ పోరుగల్లుగా మారుతోంది. ఎన్నికల నాటికి ఇది మరింత ఉధృతం కానుందనడంలో సందేహం లేదు. ఇంతకాలం బిఆర్ఎస్ చెప్పిందే వేదంగా రాజకీయాలు నడిచాయి. అలాగే తెలంగాణ సెంటిమెంట్‌తో నెట్టుకొచ్చారు. కానీ ఆ పప్పులు ఉడకవని కాంగ్రెస్ గెలవడంతో రుజువయ్యింది. అందుకే బిజెపి దూకుడు రాజకీయాలు చేపట్టింది. ఎన్నికలకు ముందే బిజెపి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటుందని భావిస్తున్నారు.

# ఇంద్రపాలనగరం అయ్యప్ప గుట్టపై ఘనంగా మహా పడిపూజ

## – భక్తులకి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలలోని ఇంద్రపాలనగరం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు గోధుమగడ్డ పద్మ జలంధర్ రెడ్డి దంపతులు భక్తులకు గత 22 సంవత్సరాలుగా అన్నదాన మరియు మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్క భక్తునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, స్వాములు పావురాల కృష్ణ, గురుస్వామి, రుద్రల గోపాల గురుస్వామి, కృష్ణమూర్తి గురుస్వామి, తదితర అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం

## అత్యవసరంగా కోల్‌కతా విమానాశ్రయంలో దింపివేత

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి**

సాంకేతిక సమస్య కారణంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కోల్‌కతా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. కోల్‌కతా–భువనేశ్వర్– బెంగళూరు విమానం సోమవారం సాయంత్రం 5:10 గంటలకు కోల్‌కతా నుంచి బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన అరగంట తర్వాత అంటే 5:40 గంటలకు విమానం గాల్లో ఉండగా ఏదో పగిలిన శబ్దం వచ్చినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందుజాగ్రత్తగా విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ కోసం ఎయిర్ కంట్రోల్ అధికారులను కోరారు. వారి అనుమతితో విమానాన్ని కోల్‌కతాకు తిరిగి మళ్లించారు. సాయంత్రం 6 గంటల సమయంలో విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎయిర్‌లైన్స్‌కు చెందిన అధికారులు, సిబ్బంది విమానంలో సాంకేతిక లోపానికి గల కారణాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఇక ఎయిర్‌లైన్స్ అధికారులు ప్రయాణికుల కోసం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

# వెలుగునివ్వని హైవే సెంట్రల్ లైట్లు.






## రాత్రి 9 గంటల తర్వాత అంధకారంలో మండల కేంద్రం.

## స్పందించని కాంట్రాక్టర్లు అధికారులు.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలో హైవే రోడ్డు లో ఉన్న సెంటర్ స్ట్రీట్ లైట్లు గత కొన్ని రోజులుగా వెలుగునివ్వడం లేదు. రాత్రి సమయంలో దుకాణాలు తెరిచి ఉన్నంతవరకు మాత్రమే రోడ్డు మీద కాంతివంతంగా ఉంటుంది. అనంతరం దుకాణాలు మోసిన తర్వాత అంధకారంగా మారిపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గరిడేపల్లిలో ఉన్న 40 సెంట్రల్ లైటింగ్ పోళ్ళలో సగం కూడా వెలగడం లేదు. కొన్ని పేర్లకు ఒక లైట్ వెలిగితే మరొక లైట్ వెలగకుండా ఉన్నాయి. ముఖ్యంగా కల్మలచెరువు ఎక్స్ రోడ్డు నుండి గ్రామీణ బ్యాంకు వరకు, సిపిఎం పార్టీ ఆఫీస్ నుండి గుండాలమ్మ తల్లి గుడి వరకు, చేపల మార్కెట్ నుండి గీత ఐరన్ షాప్ వరకు మరియు సూర్యాపేట ఎక్స్ రోడ్డు నుండి దాదాపుగా ఎంపీడీవో ఆఫీస్ దగ్గర వరకు రాత్రి సమయంలో లైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పోళ్లకు సీసీ కెమెరాలు ఉన్నా పుటేజీలు సరిగా రావడం లేదు. కావున కాంట్రాక్టర్లు అధికారులు స్పందించి వెంటనే హైవే మీద ఉన్న సెంట్రల్ స్ట్రీట్ లైట్లను మరమ్మతులు చేసి వెలుగునివ్వ వలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేత



**అక్షిత, చిట్యాల**

కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో మంగళవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి, వణిపాకల, చిట్యాల, గుండ్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్ ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సహకరించేందుకే ఫౌండేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైదులు గౌడ్, కరుణాకర్ రెడ్డి, అంజిరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎస్పీని కలిసిన ఎస్ఐ

**పినపాక, అక్షిత ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రోహిత్ రాజును ఏడూళ్ల బయ్యారం ఎస్సై నాగుల్ మీరా ఖాన్..మర్యాదపూర్వకంగా కలిశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి:

**అక్షిత, చిట్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల రుణమాఫీ నీ వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుబంధు అమలుపరుస్తూ ధరణిలోని లోపాలను సవరించి, రైతుల రికార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధరపై 500 రూపాయలు బోనస్ గా ఇస్తామన్న హామీని కూడా త్వరిత గతిన నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, లడే రాములు, బొబ్బలి సుధాకర్ రెడ్డి, అవిశెట్టి నర్సింహా, శీలా రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు..



# ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు

## అధ్యక్షుడిగా మేడి హరికృష్ణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటయింది. గ్రామానికి చెందిన జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గత కొన్ని ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏడుగురు వ్యక్తులతో కలిసి సంస్థ ఏర్పాటు చేసుకొని సోమవారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అధ్యక్షుడు మేడి హరికృష్ణ సారథ్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు నీలం.వేణు హాజరయి నూతన కాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్.పి. సీఈవో, అనిల్ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్, ఉచిత మద్యాహ్న బోజనము, ఉచిత పుస్తకాలు , యూనిఫామ్ అందిస్తుందన్నారు. తహసిల్దార్ , ఎంపీడీవో , ఎన్ ఎం ఓ లు మాట్లాడుతు ఉపాధ్యాయులు విధ్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు కృషి చేయాలన్నారు. టి పి టి ఎఫ్ బచ్చన్నపేట మండల అద్యక్షుడు మహ్మద్. అంకుషావలి మాట్లాడుతు కొత్త ప్రభుత్వం బదిలీలు , పదోన్నతులను వెంటనే చేపట్టాలన్నారు. టి పి టి ఎఫ్, కాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన జడ్పీ సీఈవో, అనిల్ కుమార్ , తహసిల్దార్ విశాలాక్షి , ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎంఎన్ఓ, డి వి ఎల్ ఎన్ మూర్తి గారికి, కాంప్లెక్ష్ ప్రదానోపధ్యయులు నీలం.వేణు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ బచ్చన్నపేట ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి శ్రీనివాస్, దమ్ము.నరసింహ రెడ్డి, మహంకాలి.యాదగిరి, మహ్మద్.కలీల్ అహ్మెద్, జి.నరేందర్, ఎన్.మహేందర్ రెడ్డి, మదూరి.అంబదాస్ , సత్తి రెడ్డి, భాస్కర్, కె.ఐలయ్య సి.హెచ్.చంద్ర కళ, పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాములవారి అక్షింతలు ప్రతి ఇంటికి చేరాలి









నకిరేకల్ అక్షిత ప్రతినిధి

శ్రీరాములవారి అక్షింతలు హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి రామన్నపేట గౌడ్స్ కాలనీ యందు పంపిణీ చేస్తూ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి అక్షతలు చేరాలని భవ్య రామ మందిరం నిర్మాణం ప్రతి ఒక్క హిందువుల కళా అని జనవరి 22న అయోధ్యలో శ్రీరాములవారి ప్రాణ ప్రతిష్ట రోజు ప్రతి హిందువు తమ ఇంటి ముందు దీపాలు వెలిగించి దీపావళి జరుపుకోవాలని సూచించారు ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా మంగళహారతులతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో స్థానిక రామభక్తులు రాపోలు రమేష్, సిందం లింగయ్య,చంద్రగిరి వెంకటేష్,రాపోలు రాజశేఖర్,చెరుకు ఉపేందర్,చిన్నపాక స్వామి,అమర్,నితిన్ యశ్వంత్,సిద్ధు,నిఖిల్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమంకి ఆహ్వానం అందిన స్వామీజీ ఎమ్మెల్యే గాంధీ సత్కారం



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి

అయోధ్య రామ మందిరం నిర్వాహకుల నుండి తెలంగాణ రాష్ట్రంలోని 45 మంది స్వామీజీలకు ఆహ్వాన మందడం జరిగింది ఆ ఆహ్వానితులలో మన శేరిలింగంపల్లి చెందినటువంటి స్వామీజీకి ఆహ్వానం అందింది. ఆ సందర్భంను పురస్కరించుకుని వారికి మన పరికపూడి గాంధీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమం మిద్దెల మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టీఎస్ మీసా) రాష్ట్ర కార్యదర్శి నఫీస్ అహ్మద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎఎ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక కయిరలి స్కూల్ లో మీసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జానీపాషా, ఎండి. అజీముద్దిన్ అధ్యక్షతన జరిగిన టీఎస్ మీసా మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన డిఎ, డి ఆర్ బకాయిలు ఇవ్వాలని, పిఆర్సి వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మైనారిటీ ఉద్యోగుల అభ్యున్నతికి టీఎస్ మీసా పనిచేస్తుందని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించే బాధ్యత మీసా తీసుకుంటుందన్నారు. ఉద్యోగులుగా ప్రభుత్వ విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రథమంగా ఉంచాలని కోరారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ.అలీం, దస్తగిర్, మహమూద్ అలీ, సాజిద్ అలీ, నుస్రత్ అలీ, అమీనుద్దిన్ , జాన్ మొహమ్మద్,సమీర్ అహ్మద్, గులాం అహ్మద్, మాక్బూల్ అహ్మద్, అహ్మద్ హుస్సేన్, ఫాతిమా, మెహ్రున్నిసా, వహీదా, తస్లీమ్, రియాజ్ , మహబూబ్, అజహర్ పాల్గొన్నారు.



# పెరుగుతున్న అసమానతలు

## పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

దేశంలో మతోన్మాద బీజేపీని నిలువరించేందుకు లౌకిక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్న మెయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామంలో సీపీఎం మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని అన్నారు. గడిచిన 10 ఏండ్ల కాలంలో ప్రభుత్వ రంగసంస్థలను అమ్మివేసిందాన్నారు. దేశ సంపాదనను ఆధాని, అంబానిలకు దోచి పెడుతుందన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగం 50సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు.జామిలి ఎన్నికలు నిర్వహించెందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. జమిలి ఎన్నికలు జరపడం అంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీయడమవుతుందన్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు కోవిడ్ తరువాత ఉపాధి కోల్పోయినరాని, చిన్న చిన్న ఉద్యోగాలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్న వారి జీవితాలు అప్పుల పాలైనాయన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసినాయన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు చేసిన వారికి అండగా బీజేపీ ప్రభుత్వాలు ఉంటున్నాయని విమర్శించారు. గుజరాత్ హైకోర్టు బిల్కిస్ భాను అత్యాచార నిందితులను సత్ప్రవర్తన సాకుతో వారానికి విడుదల చేస్తే బీజేపీ నాయకులు వారిని ఊరేగించి స్వాగతించడంపై దేశ వ్యాప్తంగా నిరసనలు జరిగినాయన్నారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ఏనాడూ దాని గురించి స్పందించలేదన్నారు. ఈ రోజు బిల్కిస్ భాను అత్యాచార నిందితులకు గుజరాత్ హైకోర్టు ప్రకటించిన క్షమబిక్షను సుప్రీం కోర్టు కొట్టివేసిందని, తీర్పు అధికార బీజేపీ ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు. కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి రావడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి బీజేపీకి బుద్ధిచెబుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలని చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. 2లక్షల వరకు రుణమాపీ వెంటనే చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారాంటిలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులు పగిడోజు రామూర్తి, మండల నాయకులు పిల్లుట్ల సైదులు,ఉన్నం వెంకటేశ్వర్లు, కందుకూరు రమేష్, గోవిందరెడ్డి, పొదిల శ్రీను, మట్టపల్లి వెంకటేశ్వర్లు, లింగయ్య, వెంకన్న, మంగ, శాఖ కార్యదర్శి నగేష్, నాగరాజు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రిక అందజేత






**- ఈ నెల 14న శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం**

**- అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవిరంగనాయక స్వామి వారి కళ్యాణం మహెూత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను హాజరు కావాలని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీషపృద్విరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్ లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి స్వామివారి కళ్యాణం మహెూత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ చెన్నకేశ్వర దేవస్థానంలో డిసెంబర్ 17నుంచి జనవరి 14వరకు స్వామివారి మార్గలి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. స్వామి వారి కళ్యాణం జనవరి 14 ఉదయం 10:30 గంటల నుంచి నిర్వహించబడుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపాకు పాత్రులు కాగలరాణి కోరారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఎంపిటిసి ఎండి రేహాన్, గొలుసుల ప్రసాద్, ఎండి అక్రం, మోటే రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో నమోదు చేసిన పంటల వెరిఫికేషన్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలం లోని నేరళ్లపల్లి గ్రామం లో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ) డి ఎల్లయ్య పంటలను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా వరి, ఇతర పంటలను సర్వే నంబరు ల వారిగా పరిశీలించి రైతులకు తగు సూచనలు చెయ్యడం జరిగింది. యాసంగి లో వివిధ రకాల పంటలను సాగు చేసే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి కి తెలియజేసి పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించటం జరిగింది. ఈ కార్యక్రమం లో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కుమార్, రైతులు నర్సింహ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక అమ్మవారి కళ్యాణ మహెూత్సవం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని టి పి గౌరారం గ్రామానికి చెందిన శ్రీ ఏకశిలా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ చిలుకూరు దశరథ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి కాచి కాపాడాలని ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమ్ము యాదమ్మ బిక్షం, తుంగపాడు సర్పంచ్ దండిగా అలివేలు నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరు బిక్షం, రాజశేఖర్ గ్రామ పెద్దలు భక్తులు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో కంధాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ సన్నాహాక సమావేశం అనంతరం ఉపేందర్ రెడ్డి చేత లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉపేందర్ రెడ్డికి హ్యాపీ బర్త్ డే చెప్పారు.



# మానవ సేవే మాధవ సేవ అంటున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**నేనున్నానంటూ భరోసా కల్పించడం... మనోధైర్యం..**

**అండగా వుంటూ.....అన్ని విధాలా**

**ఆదుకుంటా అంత్యక్రియలు**

**అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి**







**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి సాగర్ మండలం, నేతాపురం గ్రామవాస్తవ్యులు అయినటువంటి సిగపట్ల వెంకటేశ్వర్లు ఈరోజు అనగా తేది:09-జనవరి వారి వయస్సు 50సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం బుసిరెడ్డి ఫౌండేషన్ ను సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది... దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు "అహంబ్రహ్మాస్మి" భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



# ఆహ్లాదం ఆనందం నింపిన భద్రాచలం డిపో ఉద్యోగుల వనభోజనాలు

-ఉద్యోగుల మానసిక ప్రశాంతత కోసమే వనభోజనాల కార్యక్రమం

-భద్రాచలం డిపో విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం

-ఆర్టీసీ భద్రాచలం డిఎం వి.రామారావు

భద్రాద్రి/ అక్షిత బ్యూరో :

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల్లో మానసిక ప్రశాంతత నెలకొల్పేందుకు విధుల నిర్వహణలో మరింత ఉత్సాహం గా సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రయాణికుల సేవలో పునరంకిత మయ్యేందుకుగాను ఆర్టీసీ ఉద్యోగులందరినీ ఒక్కచోట చేర్చి నిర్వహిస్తున్న వనభోజనాలు కార్యక్రమం భద్రాచలం డిపోలో అత్యంత ఆనందం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు.మంగళవారం డిపో గ్యారేజ్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో డిపో మేనేజర్ వి రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.భద్రాచలం డిపో ప్రారంభం నాటి నుండి అంకితభావంతో తమ విధులను నిర్వర్తించి భద్రాచలం డిపో అభివృద్ధిలో భాగస్వాములై రిటైరైన పలువురు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి.రామారావు ఆధ్వర్యంలో పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసీలో తాము పని చేసిన కాలం నాటి పని పరిస్థితులను ఆర్టీసీ ఉద్యోగంతో తమ పిల్లల్ని చదివించుకోవడం ద్వారా తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకున్న విధానాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామారావు ప్రసంగిస్తూ విధి నిర్వహణలో అందరూ సంతోషంగా విధులు నిర్వర్తించాలని సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఆర్థికంగా సంస్థకు ప్రయోజనంగా ఉందని ఉద్యోగులు ఓర్పుగా నేర్పుగా విధులు నిర్వహించాలని సూచించారు.ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఆర్టీసీలో ఉత్తమ పనితీరు కనపరిచి రిటైర్ అయిన ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని సంస్థ అభివృద్ధి కోసం అందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు గ్యారేజ్ ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది హాజరై సంతోషాల నడుమ వనభోజనాలు చేశారు.అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) వి.గౌతమి ఆధ్వర్యంలో క్విజ్ అంత్యాక్షరి మూగ ప్రదర్శ మ్యూజికల్ చైర్ లెమన్ స్పూన్ స్కిప్పింగ్ తదితర ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విజేత లందరికీ డిపో మేనేజరు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ వాకా వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఉద్యోగులు ఎంవిఎస్ఎస్ నారాయణ బి.వి.ఎన్.రావు సీనియర్ అసిస్టెంట్(పర్సనల్) నరసింహ ఆఫీస్ సిబ్బంది జ్యోతి,సుబ్బలక్ష్మి సూపరింటెండెంట్ బి.ఎన్.రావు,డి.ఎన్.రావు సూపర్వైజర్లు రమణ,టి.నర్సింహులు హరికృష్ణ గుండు మాధవరావు డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఎస్.వి.రామయ్య నభి ఉద్యోగులు ప్రసాద్ ప్రతాప్ బాలకృష్ణ డిఎన్ రావు రమాదేవి సోడె లక్ష్మి,రమణమ్మ మాలుంబీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి



గాదే రమేష్‌మాదిగ జర్నలిస్టుల ఫోరంఅధ్యక్షులు

మునుగోడు, అక్షిత ప్రతినిధి:

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రాంతంలోని జర్నలిస్టులంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందిగా గాదే రమేష్ మాదిగ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోమవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో జర్నలిస్టులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా కమిటీని నియమించారుసిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుర్జకుంట రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ గార్డెన్ లో ఎం జె ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా కోర్డినేటర్ డి అశోక్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎం జె ఎఫ్ నూతన జిల్లా కార్యవర్గ%శీ% వీరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మంగళవారం ఇట్టి సమావేశానికి ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎం జె ఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా గురజకుంట రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య ఉపాధ్యక్షులుగా రాజు, శివ దాసు, కోశాధికారిగా మస్కూరి స్వామి, సహయ కార్యదర్శులు మస్కూరి జహంగీర్ రాజు, ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎంజెఎఫ్ పనిచేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి మాట్లాడుతూ... మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, రాష్ట్ర కార్యదర్శి జీడిమెట్ల రవీందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డనేటర్ డి అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్ కి నాతోటి మిత్రులు సిద్దిపేట జిల్లా నాయకులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జర్నలిస్టు సమస్యలపై నిరంతరం అహర్నిశలు కష్టపడతాన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడుతాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జర్నలిస్ట్ లు పాల్గొనడం జరిగింది.

# కాళీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బస్ బాడీ వద్దగల కాళిమాత ఆలయం ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకాంత్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కాళీమాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అనిల్ గౌడ్, శ్రవణ్, గోపాల్, ప్రభాకర్ రెడ్డి, సందీప్, వారి ఆహ్వానం మేరకు అమ్మవారి దర్శించుకొని అశీసులు తీసుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో పల్నాటి అశోక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ..



# బోరు పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం



తాడ్వాయి, అక్షిత ప్రతినిధి

మేడారం సమ్మక్క సారలమ్మల భక్తులకు తాగునీటి అందించే బోర్లను శుభ్రపరచడంలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు గత2022లో జాతర మూతలు పెట్టాల్సిన అదికారులు కొన్నింటిని పెట్టకుండానే వదిలేశారు అనంతరం వాటిని వినియోగం తీసుకురావడానికి శుభ్రం చేయడం కష్టతరంగ మారింది అయితే ఈ శుభ్రం చేసే టైంలో జియా లిస్టులు పర్యవేక్షణ చేపట్టాల్సి ఉండగా వారు ఎక్కడ కనబడిన దాఖలాలు లేవు అంతేకాకుండా క్లోరినేషన్ బావులలో బోరు బావులలో కూడా వేయాల్సిన వారు చేయాల్సింది కానీ అట్లాంటిది చేయకుండా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తులంతో భక్తులు ఈ నీటిని తాగి అస్వస్థతకు గురైయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి భక్తులకు మంచినీటి అందించాలని భక్తులు కోరుతున్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

రేకుల షెడ్డులో కుళ్లిపోయిన మహిళా మృతదేహం

దర్యాప్తు చేపడుతున్న పోలీసు బృందం

రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:మంగళ పల్లి గ్రామానికి చెందిన కాలే రాజ్ కుమార్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన గుండ్ల శ్రీశైలం యొక్క వ్యవసాయ భూమి ని కౌలుకు చేస్తున్నాడు. మంగళవారం రోజు అనగా తేదీ: 09.01.2024 నాడు ఉదయం 08.50 గంటలకు అతను భూమి దగ్గరకి రాగా, తన పక్క పొలం ను కౌలుకు చేసే యాదయ్య తో కలసి, యాదయ్య బండి కొరకు నట్లు బోల్ట్ లు కొరకు, అట్టి పొలం లో శ్రీశైలం యొక్క రేకుల షెడ్డు కలదు, అట్టి రూమ్ ను ఓపెన్ చెడి చూడగా, అందులో ఒక మహిళ చనిపోయి, కుళ్లిన స్థితిలో ఉన్నది. వెంటనే అతను 100 డయల్%శ్రీ% చేయగా, వెంటనే పోలీస్ వారు అక్కడికి చేరుకొని, విచారించగా, అట్టి మహిళ వయస్సు 50-55 సం. లు గా కనబడుతున్నది. అట్టి మహిళ 10-12 రోజుల క్రితంమే చనిపోయి, నల్లగా కమిలిపోయి దుర్వాసన వస్తున్నది. ఇట్టి విషయం పై కాలే రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు పై పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని, ఇట్టి మృతదేహం ను ఉస్మానియా



హాస్పిటల్ కు తరలించినారు, దర్యాప్తు చేస్తున్నారు.అట్టి మహిళ యొక్క శరీరం పై గల ఆనవాలు కుడి చెయ్యి పై మూడు స్టార్ గుర్తులు నల్లని మరియు ఎరుపు రంగులో ఉన్నవి. మెడలో నల్ల పూసలు, ఎర్ర పూసలు, ఓం గుర్తు గల లాకెట్ తో కలిగిన పూస్తేల తాడు, కుడి ాలు కు నల్లని దిష్టి దారం కలదు. రెండు కాళ్ళకు, చేతుల యొక్క గోర్ల కు రెడ్ నైల్ పాలిష్ వేసి ఉన్నది. చెవులకు రింగులు కలవు ఎడమ చేతి పై హిందీ లో టాటు కలదు.



# బాండెడ్ లేబర్ నిర్మూలన లో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

## కాజీపేట పోలీస్ ఏసిపి డేవిడ్ రాజ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మానవ అక్రమ రవాణా బాండెడ్ లేబర్ నిర్మూలన కోసం స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయమైనదని కాజీపేట పోలీస్ ఏసిపి డేవిడ్ రాజ్ అన్నారు. మానవ అక్రమ రవాణా బాండెడ్ లేబర్ నిర్మూలన కోసం ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆసంత భవన్ లో ఎఫ్ ఎం, ఎం, సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ రెజీనా చిన్నప్ప అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాజీపేట పోలీస్ ఎసిపి డేవిడ్రాజు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది మానవజాతికి తీరని కలంకా మారిందని అలాగే బాండెడ్ లేబర్ సమస్య వల్ల అనేక రకమైన సమస్యలు తలెత్తి మనుషుల యొక్క అవయవాల దోపిడీ లైంగిక వేధింపులు వెట్టిచాకిరి వంటివి అనేకం మానవ అక్రమ రవాణా బాండేడ్ లేబర్ వల్ల జరుగుతున్నాయని దీనిని నిర్మూలించుటలో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా పనిచేస్తే తప్పకుండా నిర్మూలించవచ్చునని దీనికోసం అంకితభావంతో స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమానికి విశిష్ట తిథిగా మద్రాస్ హైకోర్టు న్యాయవాది రాజకుమార్ హాజరై మాట్లాడుతూ చట్టంలో అనేక మైనటువంటి హక్కులు మానవ అక్రమ రవాణా కోసం బాలల అక్రమ రవాణా బాండెడ్ లేబర్ కోసం రూపొందించబడినయని మనిషికి జీవించే హక్కు స్వేచ్ఛ హక్కు పనిచేసే హక్కులు ఎలాగ ఉన్నాయో వాటిని పొందేటువంటి సంపూర్ణమైనటువంటి హక్కులు మనిషి పొంది ఉన్నాడని వాటిని కాదని బలవంతంగా పని చేయించేటువంటి ఏ పని అయినా కూడా చట్టంలో శిక్షారమని దానికి కారకులైన వారిని శిక్షించేందుకు చట్టంలో అనేకమైనటువంటి సెక్షన్లు రూపొందించబడినయని ఈ సందర్భంగా సామాజిక కోణంలో స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు కృషి చేసినట్లయితే మనిషి యొక్క హక్కులను కాపాడి స్వేచ్ఛగా జీవనం గడిపేందుకు స్వేచ్ఛగా పనిచేసుకునేందుకు జీవించేందుకు హక్కులు పొందుతాడని దీనికోసం స్వచ్ఛంద సంస్థలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ బెంగళూరు నుండి విచ్చేసిన డా, జొబి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఐజయం అనేక సంవత్సరాలుగా



బాండెడ్ లేబర్, మానవా అక్రమ రవాణా,నిర్మూలన కోసం పనిచేస్తుందని సమాజాన్ని మేల్కొల్పేందుకు స్వచ్ఛంద సంస్థలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వారితో కలిసి పనిచేస్తూ వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం తమ సేవలు అందిస్తుందని క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం ను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు క్షేత్రస్థాయిలో మానవ అక్రమ రవాణా బాండేడ్ లేబర్ నిర్మూలన కోసం స్వచ్ఛంద సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహబూబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ లు అనిల్ చందర్రావు నాగవాణి హనుమకొండ డిసిపిఓ సంతోష్ ఏ హెచ్ టి యు సిఐ వెంకట్రామ్ సిబ్బంది ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్ ప్రోగ్రాం అధికారి భత్తుల కరుణ, కైలాష్, సిబ్బంది తో పాటు పోలీస్ సిబ్బంది వరంగల్ హనుమకొండ మహబూబాద్ నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని మానవ అక్రమ రవాణా బాండెడ్ లేబర్ నిర్మూలన కోసం ఒక కార్యాచరణ రూపొందించి తద్వారా వారికి పునరావాసం భవిష్యత్తులో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తపడేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేయవలసిన కృషిని గురించి ఈ సందర్భంగా వక్తలు స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ఈ యొక్క దురాగాతాలను నిర్మూలించేందుకు సాధ్యమైన రీతిలో ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు.మూడు జిల్లాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డా, పాలడుగుల సురేందర్,ఎం కుమారస్వామి, సుధాకర్, ఇమాన్యెల్,దినకర్,ప్రభాకర్,ఎదునూరి రమేష్, శోభారాణి, శ్రీనివాస్, సుధాకర్,దామోదర్, పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచే విధంగా కార్మిక చట్టాలు

**వరంగల్,అక్షిత బ్యూరో :**

కేఎల్ మహేంద్ర నగర్ డాక్టర్స్ కాలనీ లో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతున్న సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి గారు గన్నారపు రమేష్ లు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు హెల్త్ చెకప్ చేయించుకోవాలని కార్మికులకు పిలుపునిస్తూ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని కానీ ఇప్పటి వరకు నిజామైన భవన నిర్మాణ కార్మికులు లెబర్ కార్డు లేనిపరిస్థితులలోభవన నిర్మాణ కా ర్మికులు ఉన్నారు.భవన నిర్మాణ కార్మికులు కూలి కోసం పడిగాపులు కాస్తూ పని దొరకక నానా ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందేనని భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా వస్తున్నటువంటి బెనిఫిట్స్ను పెంచి కార్మికులకు అందే విధంగా చూడాలని అన్నారు కార్మికులకు పని చేస్తున్నటువంటి పనిముట్లకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని అడ్డా ప్రాంతాల్లో షెల్టర్స్ ఏర్పాటు చేయాలని లేబర్



కార్డు ఉన్న కార్మికులకు టూ వీలర్స్ ఇవ్వాలని.కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు.సంస్కరణల పేరుతో కార్మిక ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బుస్స రవీందర్ ఎండి కాసిం ఏఐటీయూసీ జిల్లా నాయకులు సంర కుమార్ మంద అయిలయ్య కేఎల్ మహేంద్ర నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి పరికరాల రమేష్ ఎండి అక్బర్ షబానా అంజద్ వరలక్ష్మి కైరున్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ గడ్డ - సమస్యల అడ్డ



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

పేరుకే బోథ్ నియోజక వర్గ కేంద్రం. ప్రకృతి సంరక్షణ లో ఏర్పాటైనా పల్లె ప్రకృతి వనాలు నిరాధారణ కు లోనై కొన్ని చోట్ల అసాంఘిక కార్యాక్రమాలకు అడ్డాలుగా మారాయి. బోథ్ లోని పల్లె ప్రకృతి వనానికి వెళ్లే దారి లో ఆదర్శ పాఠశాల, కస్తూర్బా స్కూల్ ళ్లు ఉన్నాయి. వాటి ప్రహరీ గోడలు కూలిపోయినవి. పల్లె ప్రకృతి వనానికి వెళ్లే దారిలో వర్షపు నీటి ప్రవాహం కు రోడ్డు రెండు చోట్ల కోతకు గురై మోకాలి మంటి లొందలు ఏర్పడ్డయి. వనానికి వెళ్లే



పరిస్థితి లేదు. కాస్తూర్బ స్కూల్ కు వెళ్లే కొత్తగా వేసిన సీసీ రోడ్డు పగుళ్ళు తేలింది. పల్లె ప్రకృతి వనానికి వెనకాల మహాలక్ష్మి దేవాలయం కలదు. ఇక్కడ సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి. అలాగే హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలి. ప్రహరీ గోడలు కట్టి విద్యార్థులకు రక్షణ కల్పించాలని మనవి.బోథ్ వారసంత విషయానికి వస్తే నియోజకవర్గం లో నే అతి పెద్ద వారసంత ఇది. ప్రతీ మంగళవారం దూర ప్రాంతాల నుండి ఈ అంగడికి కూరగాయలు, వివిధ రకాల వస్తువులు క్రయ విక్రయాలు జరుపడానికి వస్తుంటారు. ఇరుకు సందులో సంత... ఆడ, మగ ఒకే దారిలో రాక పోకలు.



వ్యాపారస్థులు అందరూ ప్రతీ దుకాణం దుకాణం కు కొంచెం ఖాళీ ప్రదేశం వదిలి కూర్చునేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ సారి తై బజారు వేలం లక్షల్లో పలుకుతుంది. కానీ సరి ఐనా వసతులు ఏర్పార్చడం లో విఫలం. ప్రతీ వారం ప్రతీ వర్తకుని దగ్గర %తీం% 50-60 రూపాయలు తీసుకోవడం జరుగుతుంది.ఈ వార సంతకు వచ్చే వారికి తాగు నీటి వసతి ఏర్పర్చాలి అలాగే మూత్రశాలలు కూడా ఏర్పర్చాలి. రద్ది గా జరిగే ఈ సంతలో పశువుల సంచారం కూడా ఎక్కువనే. పశువులు సంచారించకుండా చూడాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. రైతుల దగ్గర తై బజార్ ఫీజు తీసుకోవద్దు అని మనవి చేసుకుంటున్నాము.



# బ్యాడ్మింటన్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ అధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అదనపు డిసిపి పి.సంజీవ్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలియజేసారు. ఈ నెల 5నుండి7వ తారీఖు వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు సత్తాచాటారు. ఈ పోటీల్లో 55సంవత్సరాల వయస్సు విభాగంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి మిక్సింగ్ డబుల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించగా, సింగల్స్ విభాగంలో రన్నరప్ నిలవడంతో పాటు డబుల్స్ విభాగంలో అదనపు డిసిపి సంజీవ్ సంజీవ్‌తో కల్సి ఆడిన డబుల్స్ విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో రన్నరప్ నిలిచారు. ఈ పోటీల్లో ఒక గోల్డ్‌తో పాటు రెండు సిల్వర్ పతకాలను సాధించిన ందుకుగాను ఈ సంవత్సరం మార్చ్‌లో హరియాణాలోని పంచాకుల జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏసిపి జితేందర్ రెడ్డి ఎంపికైనాడు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించడంతో పాటు, రాబోవు రోజుల్లో మరిన్ని పతాకాలను సాధించడంతో పాటు నేటి తరం క్రీడాకారులకు అదర్శంగా నిలవాలని సూచించారు.

# ఒక్క కొడుకు ఉంటే కీడు

## జోరుగా వదంతులు
## వదంతులు... అబద్దం
## ఎవరూ నమ్మొద్దు
## వేదపండితులు సూర్యకుమార్ శర్మ

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**

ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ కీడుతో వచ్చిందని ఒక్క కొడుకు ఉన్న మహిళలకు పండుగ కీడు అని సోషల్ మీడియాతో బాటుగ్రామాల్లో బహిరంగంగాజరుగుతున్న ప్రచారం జోరుగా కొనసాగుతుంది . అభివృద్ధిలో అంతరిక్షంపైకి దూసుకుపోతున్న నేటి కంప్యూటర్ కాలంలో ఇప్పటివరకు ఎన్నో వింత ఆచారాలు మూఢనమ్మకాలు సమాజంలో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రజల మూడనమ్మకాలను రూపుమాపేందుకు ఓవైపు ప్రయత్నాలు జరుగుతుండగా మరోవైపు ఇటువంటి మూఢనమ్మకాలు రోజుకొకటి తెరమీదకు మీదికి తీసుకొస్తు విసృత ప్రచారం చేస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతుంది. మరికొన్ని రోజుల్లో సంక్రాంతి పండుగ రాబోతున్న వేళ తాజాగా మరో పుకారు జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఒక్కడే కొడుకు ఉన్న మహిళలు వెంటనే ఈ పని చేయాలని లేకుంటే కీడు తప్పదన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం పల్లెల్లో శరవేగంగా పాకుతుంది. ఒక్క కొడుకు ఉంటే కీడు ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ కీడు వచ్చిందని ,అందుకని ఒక్క కొడుకు ఉన్న మహిళలు ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కుమారులు ఉన్న మహిళల వద్ద నుండి ఎంతో కొంత డబ్బు తీసుకొని ఆ డబ్బుతో ఐదు రకాల గాజులు కొనుక్కొని ధరించాలాని ,ఇది సంక్రాంతిపండుగ లోపుపూర్తి చేయాలని లేకుంటే కీడు తప్పదు అన్నట్లు ఓమూఢ ప్రచారం విస్తృతంగా ప్రచారం అవుతుంది.

అన్ని వదంతులే, ఎవ్వరూ నమ్మవద్దు

కొందరు కావాలనే పుట్టించి మూఢనమ్మకం ఇదనీ ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మి ఎవరుకూడా ఆచరించవద్దని వేదపండితులుసూర్యకుమార్ శర్మ తెలిపారు.సంక్రాంతికి ముందు ఐదు రకాల గాజులు ధరించకుంటే కీడు తప్పదు అని కొత్త వదంతులుతీసుకొచ్చారని ,వీటిలో ఎటువంటి నిజం లేదని ఇలాంటి పుకార్లను ఎవరు నమ్మవద్దని ఆయన అన్నారు.

# శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేత






**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవిరంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవాలకు విచ్చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను స్థానిక సర్పంచ్ గోదాసు శిరీషపృద్విరాజ్, ఆలయ కమిటీ ఛైర్మన్ లవణం ఉపేందర్ ఆహ్వానించారు. నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి స్వామివారి కళ్యాణం మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ చెన్నకేశ్వర దేవస్థానంలో డిసెంబర్ 17నుంచి జనవరి 14వరకు స్వామివారి మార్గలి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ తెలిపారు. స్వామి వారి కళ్యాణం జనవరి 14 ఉదయం 10. 30 గంటల నుంచి నిర్వహించబడుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపాకు పాత్రులు కాగలరాణి కోరారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఎంపిటిసి ఎండి రేహాన్, గొలుసుల ప్రసాద్, ఎండి అక్రం, మోటే రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐసిఎస్ తనిఖీలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఫెర్టిలైజర్స్ ఇన్వెంటరి సర్టిఫికేట్ సిస్టం (ఎఫ్ఐసిఎస్) వారంలో తనిఖీలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల దుకాణాల్లో మిర్యాలగూడ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పోరెడ్డి నాగమణి తనిఖీ చేశారు. ఎరువుల, విత్తనాల నిల్వలు, స్టాక్ రిజిస్టరు తనిఖీ చేశారు. ఎఫ్ఐసిఎస్ కింద వారంలో 10 దుకాణాలు తప్పని సరిగా చేయాల్సి ఉంటుంది, అందులో భాగంగా సోమవారం నుండి బుధవారం వరకు 5, గురువారం నుండి శనివారం వరకు 5 దుకాణాలు తనిఖీ చేయనున్నట్టు ఆమె తెలిపారు. మంగళవారం హోల్ సేల్ ఎరువుల దుకాణలను తనిఖీ చేశారు. దుకాణదారులు ఈ పాస్ మిషన్ క్రయవిక్రయాలు చేసుకోవాలని కోరారు. అమ్మకాలు ఏ రోజుకు ఆ రోజు స్టాక్ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# సంక్రాంతి సెలవులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి...

## కూకట్పల్లి ఏసిపి శివ భాస్కర్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సంక్రాంతి పండుగ సందర్భంగా దూరప్రాంతాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని కూకట్ పల్లి ఏసిపి శివ భాస్కర్ సూచించారు.మకర సంక్రాంతి పండుగ సెలవులలో దొంగతనముల నివారణ కై కూకట్పల్లి పరిసర ప్రాంతాలలోనీ ప్రజలకు ఏసిపి శివ భాస్కర్ సిఐ వెంకన్నలు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కెపిహెచ్బి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఊరు వెళ్లాల్సి వస్తే వారి విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని లేనట్లయితే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని తెలిపారు. ఊరికి వెళ్లేటప్పుడు సెక్యూరిటీ అలారం మరియు మోషన్ సెన్సార్ ను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమును ఏర్పాటు చేసుకోవాలని తాళము వేసి ఊరికి వెళ్లే పరిస్థితి వస్తే అందుబాటులోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలని వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని ద్విచక్ర వాహనములకు తప్పకుండా తాళాలు వేయాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ఆన్లైన్ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని పాలవారికి న్యూస్ పేపర్ బాయ్ లకు ముందస్తు సమాచారం ఇస్తూ ఇంటిముందు పాలు పేపర్లు విడిచి వెళ్లకుండా ఉండేటట్టు చూసుకోవాలని తెలిపారు. వాచ్మెన్లను నియమించుకునేటప్పుడు నమ్మకమైన వారిని మాత్రమే ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఊరు వెళ్లేటప్పుడు పక్కింటి వారికి చెప్పి వెళ్ళడం ఉత్తమం అన్నారు.బంగారు ఆభరణాలు ధరించి శుభకార్యాలకు కానీ ఆలయాలకు కానీ వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని వెల్లడించారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.మీ ఇంటి పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద స్థితిలో ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే 100కు కాల్ చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా దొంగతనాల నివారణకు పలు సూచనలతో కూడిన కడపత్రాలను విడుదల చేశారు.

